స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు:- ఎన్. సరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి 15 • సంచిక 321 • హైదరాబాద్ 13-12-62 గురువారం • 4 పేజీలు 7 నయాపైసలు

జాతీయ రక్షణనిధికి 18 కోట్లు జమ

న్యూఢిల్లీ, డిసెం 13

ఈవేళ లెక్కలు ముగించే సమయానికి న్యూఢిల్లీలోని కేంద్ర జాతీయ రక్షణనిధి శాఖలో ఇంతవరకు జమపడిన విరాళాలమొత్తం రూ. 17.79 కోట్లు. ఇందులో రూ. 5.12 లక్షలు బ్రిటన్‌నుంచి, రూ. 6.13 లక్షలు ఇతర దేశాలనుంచి అందింది.

ఇదిగాక మొత్తం 5,94,159 గ్రాములు లేదా సుమారు 50,957 తులాల బరువుగల బంగారం, బంగారు నగలూ ఇంతవరకూ విరాళంగా అందాయి.

కాజీపేట మార్షలింగు యార్డు

న్యూఢిల్లీ, డిసెం 13: కాజీపేట రైల్వేమార్షలింగు యార్డును రూ. 52.79 లక్షల వ్యయంతో అభివృద్ధి చేయడానికి రైల్వే బోర్డు సర్దుబాటు చేసింది. రైల్వే బోర్డు సర్దుబాటు చేసి మొత్తాన్ని మంజూరు చేసింది.

ఇలాగైతే: పశ్చిమ పాకిస్థాన్, డోర్నకల్ నుంచి రవాణా అయ్యేవరుకులు, సింగరేణి బొగ్గుగనులనుంచి రవాణా అయ్యేబొగ్గు, ఉత్తర ప్రాంతంనుంచి దక్షిణ ప్రాంతానికి రవాణా అయ్యేసరుకులూ కాజీపేట మార్షలింగు యార్డుకు వస్తాయి. తృతీయ పంచవర్షప్రణాళికా కాలంలో కాజీపేటద్వారా రవాణా అయ్యేసరుకు అక్కడి యార్డులోగల సౌకర్యాలను మించివుండగలదు.

సరిహద్దువివాదంపై ఢిల్లీ- పెకింగ్‌లకు సిరిమావో రాయబారం

కొలంబో సమావేశ రాజ్యాల ప్రతిపాదనల వివరిస్తారట

(1) ఈనెల 8వ తేదీన రాష్ట్రగవర్నర్ శ్రీ పగేర్ వాల్తేరులో ఆంధ్రవిశ్వ విద్యాలయ వార్షిక స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు. (2) విశాఖపట్టణం రోటరీక్లబ్ ప్రెసిడెంటు గవర్నర్‌కు ఈనెల 9వ తేదీన రక్షణనిధికి రూ. 1116 అందించారు. (3) విజయనగరంలోని మహారాజా మహిళాశాల విద్యార్థినుల సమావేశంలో ఈనెల 9వ తేదీన గవర్నర్ పతీమణి ప్రసంగించింది. (4) తోరుకొండలోని సైనికపాఠశాల విద్యార్థులు ఈనెల 10వ తేదీన గౌరవవందనాన్ని గవర్నర్‌కు సమర్పించారు.

వాస్తవ యుద్ధ విరమణ రేఖ ప్రాతిపదికపై వివాద పరిష్కారానికి కృషి జరుగాలని సూచన

కొలంబో, డిసెం 12

సిలోన్ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకే వచ్చేవారం ఢిల్లీ పెకింగ్‌లకు వెళ్లగలరు. ఇండియా- చైనాలు సరిహద్దు వివాదాన్ని సంప్రదింపుల ద్వారా పరిష్కరించు కొనేందుకై వీరు కృషిచేస్తారు.

కొలంబోలో సమావేశమైన ఆరు తటస్థ రాజ్యాలు ఈ వివాద శాంతియుత పరిష్కారానికై తాము ఏకగ్రీవముగా ఆమోదించిన ప్రతిపాదనల రహస్యంగానే ఉంచదలచాయి. ఈ ప్రతిపాదనల శ్రీమతి సిరిమావో ఇండియా- చైనా ప్రభుత్వాలకు అందచేస్తారు.

ఇండియా- చైనాలు సరిహద్దు వివాదాన్ని పరిష్కరించు కొనేవరకు ఈ ఆరు దేశాలు తమ శాంతియుత పరిష్కారకృషిని కొనసాగించడానికి నిర్ణయించుకున్నవి.

కొలంబోలో ఆరురాజ్యాలమూడు రోజుల సమావేశం సమాప్తమైంది. ఈ ఆరు తటస్థ రాజ్యాల బహిరంగసభ నేటిరాత్రి జరిగింది. దీనిలో బర్మా అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి డాక్టర్ అలి సబ్రి మాట్లాడుతూ ఇండియా- చైనాలే ఈవివాదాన్ని పరిష్కరించుకోవాల్సిఉన్నా ఈ సమావేశం రూపొందించిన ప్రతిపాదనలు యీ రెండు దేశాలు సంప్రదింపుల ప్రారంభించడానికి ప్రోత్సహిస్తాగల వన్నారు.

ఇండోనేషియా ప్రతినిధి డాక్టర్ సుబాండ్రియో మాట్లాడుతూ తటస్థ రాజ్యాలు ఇండియా- చైనాలకు చేసే సూచనలు మరీ ఆకర్షకంగా కాన్పించకపోయినా పరిశీలార్హమైనవని కాగలవని అన్నారు. ఆ తరువాత మాట్లాడిన ఘనా ప్రతినిధి తమ దేశాల కృషి ఫలవంతమవదేనని ఈ వివాదం శాంతియుతంగా పరిష్కారం అయ్యేవరకు తమకృషి కొనసాగగలదన్నారు.

కాంబోడియా ప్రతినిధి ప్రిన్స్ సిహనౌక్ తమదేశానికి థాయిలాండ్ దక్షిణ వియత్‌నామ్‌లతోకల విరోధాన్ని ప్రస్తావించారు. ఇండియా చైనాలు సంప్రదింపులు ప్రారంభించడానికి అంగీకరించాలని కోరారు.

బర్మా విదేశాంగమంత్రి ఇండియా చైనాలు సరిహద్దు వివాద పరిష్కారానికి సంప్రదింపుల ప్రారంభించాలని అభ్యర్థించారు.

సిలోను ప్రధాని శ్రీమతి బండారు నాయకే మాట్లాడుతూ అవసరమైతే ఈఆరుతటస్థ రాజ్యాలు తిరిగిసమావేశమై శాంతిసాధనకు కృషిచేయగల వన్నారు. తమ సమావేశంలోనే ప్రతిపాదనలు ఈ సరిహద్దువివాదానికి తుది పరిష్కారంకాదని అని ఇండియా- చైనాలు తుదిపరిష్కారానికి రావడానికి ప్రాథమిక కాగలవన్నారు. ఇండియా-చైనా సరిహద్దులో యథార్థ యుద్ధవిరమణ రేఖను బలవరచి ఆ ప్రాతిపదికపై ఉభయ దేశాలు సంప్రదింపుల ప్రారంభించాలని, ఈ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కారం చేసుకోవాలని కొలంబోలో సమావేశమైన తటస్థ రాజ్యాలు కాంక్షిస్తున్నాయని శ్రీమతి బండారు నాయకే తెలిపారు.

చైనా పతనానికి అధికోత్పత్తి అస్త్రం

దిబ్రూగఢ్ బహిరంగసభలో కాంగ్రెసు అధ్యక్షుని ఉద్బోధ

దిబ్రూగఢ్, డిసెంబర్ 12

"ఉత్కృష్టఘట్టంలో యావత్తు భారత దేశమూ అస్సాం ప్రజలకూ నేపా ప్రజలకూ అండగా నిలిచింది" అని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న 15 వేల మంది హాజరయిన ఒక బహిరంగ సభలో ఉద్ఘాటించారు. ప్రతి రంగంలోను అధికోత్పత్తి సాధించి చైనా దురాక్రమణను ధైర్యంగా తిప్పికొట్టాలని ఆయన హెచ్చరించారు.

భారతభూభాగంమీద చైనా వారిని వెళ్లగొట్టాలని యావత్తు భారతీయులూ దృఢనిర్ణయముతో ఉన్నారు. జాతి సమగ్రతను స్వాతంత్ర్యాన్ని హేయమైనవి పరే శాపాడుతో దాని! శపథం తీసుకున్నారు అని ఆయన అన్నారు.

ప్రధాని శ్రీ నెహ్రూ వాయిదా కత్యానికి దేశం యావత్తూ నివాళు లర్పిస్తున్నది. దేశంలో యీనాడు సమకూరిన సమైక్యత నిజంగా చరిత్రలో అపూర్వఘట్టం. కోల్పోయిన మన భూభాగంలోని ప్రతి అంగుళము తిరిగి స్వాధీన పరుచుకోవాలన్న మన హక్కు సాధించుకోడములో మనసైనికులు విజయం సాధించి తీరతారు. అని శ్రీ సంజీవయ్య ఉద్ఘాటించారు.

దేశ రక్షణకు వ్యక్తులూ, ధనమూ విరాళంగా లభిస్తున్నాయి. ఇప్పుడు కావలసింది అధికోత్పత్తి అని శ్రీసంజీవయ్య తెలిపారు.

ముందు పరిస్థితులపై చైనాకు గ్యారంటీలేమీ ఇవ్వలేము

యుద్ధవిరమణ ఉల్లంఘించే అభిలాష ఇండియాకు లేదని శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 12

"చైనా ఏకపక్షముగా అమలు పరచదలిచిన యుద్ధవిరమణను ఆటంక పరచాలని భారతదేశం అభిలషించడంలేదు. అయితే ముందేమి జరుగుతుందని చైనాకు గ్యారంటీలేమీ ఇవ్వలేదు. ముందు వ్యవహారమంతా అప్పటి పరిస్థితుల పరిణామాలనుబట్టి ఆధారపడి ఉంటుంది" అని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

చైనా దళాలు తొందరలో దక్షిణముగా కేంద్రీకరించబడుతున్నాయన్న వదంతుల్ని ప్రధాని శ్రీ నెహ్రూ ఖండించారు. ఉపసంహరించబడుతున్న కొన్ని సేనలు అక్కడ కేంద్రీకరించబడినవేమో, అయినా యీ ప్రశ్నలు కల్పితమైన ఆశాభావ్యదము కష్టము అని శ్రీ నెహ్రూ అన్నారు.

వివాతులైన మనసైనికుల సంఖ్య

అక్టోబరు 20 నుండి డిసెంబర్ 10 వరకూ నేఫారంగములోను లడాక్ రంగములోనూ కూడా యుద్ధములో మరణించిన మన సైనికుల సంఖ్య 197 అని శ్రీ నెహ్రూ రాజ్యసభలో నేడు ప్రకటించారు. వారిలో 11మంది అధికారులు, 18 గురు జూనియర్ కమీషన్ అధికారులు ఉన్నారు. గాయపడినవారు 291 మందికలరని లెక్కలు తేలినవారు 5వేలకుపైగా ఉన్నారని కూడా శ్రీ నెహ్రూ వివరించారు. ఇప్పటివరకూ సేలా తొందరలోనూ గాలు నుండి తేజపూరుకు 9811 మందిచేరారు. వాలాంగ్ రంగముండి మరో 1 వేల మంది చేరారు. ఇంకా కొంత మంది రాగలరని తెలుస్తున్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

చైనా యుద్ధ విరమణ ప్రతిపాదన పై ఇండియా నిర్దిష్టవిధానాన్ని తాను సోమవారంనాడు లోకసభలో చేసిన ప్రకటనలో స్పష్టము చేశానని యీలోగా అన్ని విధాలా భారత రక్షణ శక్తిని పటిష్టము చేయడము జరుగుతుందనీ శ్రీ నెహ్రూ ప్రకటించారు.

సరిహద్దు సమస్యను శాంతియుతముగా పరిశీలించాలంటే ముందుగా చైనా వెనక్కుపోయి 8 నాటి స్థానాలకు వెళ్ళిపోవాలన్నది ముఖ్యాంశం అని శ్రీ నెహ్రూ తిరిగి స్పష్టము చేశారు.

హేగ్ కోర్టుకు సరిహద్దు వివాదము నివేదించాలన్న తన ప్రస్తావన మన పెర్కొని శ్రీ నెహ్రూ ఇండియా, చైనాలు రెండూ ఆమోదిస్తేనే హేగ్ కోర్టుకు నివేదించడము జరుగుతుందనీ ఇందు పై ఏకపక్ష నిర్ణయము లాభం లేదనీ అన్నారు.

కాశ్మీర్ సమస్య

ఇండియా చైనా సరిహద్దు సమస్య ఎంత పెద్దసమస్య అయినప్పటికీ న్యాయ నిర్ణయానికి తీర్పుకు వదలవచ్చు. కాని కాశ్మీరు సమస్య అలా వీలులేదు. అసలు కాశ్మీరు సమస్యలో సరిహద్దు లేమిటి అన్నవివాదమేలేదు అని శ్రీ నెహ్రూ స్పష్టపరిచారు.

పార్లమెంటు అనుమతితో చైనా-ఇండియా సరిహద్దు వివాదము హేగ్ కోర్టుకు నివేదించేట్లయితే అది సరైనదని కాగలదనీ ఇదే ప్రవర్తనాలిపాయము అని కూడా శ్రీ నెహ్రూ అన్నారు

తేజపూరు ప్రజలు ఉత్సాహముతో వారికిస్తున్న సలహాలన్నీ పాటిస్తున్నారనీ అక్కడి సేనలు పటిష్టముగా నిలుస్తున్నాయనీ ఆ స్థానం ప్రభుత్వము చక్కగా నిర్వహిస్తున్నదనీ శ్రీ నెహ్రూ ప్రస్తావించారు.

సరిహద్దు వివాదంపై సోవియట్ ప్రధాని విశ్వాసం

మాస్కో, డిసెంబర్ 12

ఇండియా - చైనా సరిహద్దు వివాదం శాంతియుత సంప్రదింపులద్వారా పరిష్కృతం కాగలదన్న విశ్వాసాన్ని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ వెల్లడించారు.

భారత కమ్యూనిస్టు పార్టీ చైర్‌మెన్ డాంగే కృశ్చేవ్‌ను కలసినప్పుడు ఈ వివాద పరిష్కారాన్ని గూర్చి తమ విశ్వాసాన్ని వెల్లడిస్తూ భారత ప్రజల పట్ల సోవియట్ ప్రజలు అధిక స్నేహభావాన్ని కల్గిఉన్నారని తెలిపారు.

వందలాది ఉపాధ్యాయుల తొలగింపు

హైదరాబాద్, డిసెం 12

నేటి అత్యవసర పరిస్థితుల్లో పొదుపుచర్యగా వందలకొలది ఉపాధ్యాయులు ఉద్యోగం నుండి తొలగింప బడివారు. ఈ తొలగింపబడినవారిలో ఉపాధ్యాయినులు గూడా కలరు. ఈ ఉపాధ్యాయులలో చాలామంది ఈసంవత్సరంలోనియమింపబడినవారే. వీరంతా ప్రభుత్వ ఖర్చులో శిక్షణ పొందినవారే. తెలంగాణా ప్రాంతపు వివిధ జిల్లా విద్యాశాఖాధికారులకు 1962 ఆగస్టు తర్వాత నియమింప బడిన ఉపాధ్యాయుల తొలంగించవలసినదని వర్క్స్ ఇన్‌స్పెక్షన్ డైరెక్టొరేట్ నుండి ఉత్తర్వులు వెళ్ళాయట.

మైసూర్ గవర్నర్ జయచామరాజ వడయార్ నిన్న ఇక్కడికి వచ్చారు. నేడు ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవప్రసంగాన్ని చేస్తారు.

తక్షణమే వలసప్రాంతాల్లో స్వయం నిర్ణయాధికారం

పోర్చుగల్ అమలుపరచాలని సమితిధర్మకర్తృత్వ సంఘంచే తీర్మానామోదం

న్యూయార్క్, డిసెం 12

పోర్చుగల్ ప్రభుత్వం తక్షణమే తన వైదేశిక ప్రాంతాలలో స్వయం నిర్ణయాధికారపు హక్కును అమలుపరచాలని కోరుతూ ఆఫ్రేషియా రాజ్యాల ముసాయిదా తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘం గతరాత్రి ఆమోదించింది.

ఈ తీర్మానానికి అనుకూలముగా 78 ఓట్లు వ్యతిరేకంగా 7 ఓట్లు వచ్చాయి. 13 రాజ్యాలు ఓటుచేయలేదు.

సమితినిర్ణయాన్ని పోర్చుగల్ అమలుపరచని పక్షంలో తగుచర్యలు తీసుకోవాలని భద్రతా సంఘాన్ని ఈ తీర్మానంలో కోరారు.

తీర్మానాన్ని వ్యతిరేకించిన రాజ్యాలు: పోర్చుగల్, ఫ్రాన్స్, దక్షిణాఫ్రికా, అమెరికా, బ్రిటన్, స్పెయిన్, బెల్జియం. ఓటు చేయని రాజ్యాలు: ఆస్ట్రేలియా, ఆస్ట్రియా, బెల్జియం, కెనడా, డెన్మార్క్, గ్రీస్, ఇటలీ, లక్సెంబర్గ్, నెదర్లాండ్స్, న్యూజీలాండ్, నార్వే, టర్కీ.

ఈతీర్మానాన్ని 49 ఆఫ్రేషియా రాజ్యాలు ప్రతిపాదించాయి. తన కాలనీల ప్రజలపై దమననీతిని పాటిస్తున్న పోర్చుగల్‌కు ఆయుధాలు ఇతర సైనిక సామగ్రి అమ్మకం నిల్చుటలను అన్ని రాజ్యాలూ ఆపివేయాలని తీర్మానంలో ఉంది. ఈ తీర్మాన భాగానికి అనుకూలముగా 65 ఓట్లు, వ్యతిరేకంగా 17 ఓట్లు వచ్చాయి. 16 రాజ్యాలు ఓటు చేయలేదు. పోర్చుగల్‌కు అస్త్రాయుధాలు సలహ ప్రజల పీడనకు వినియోగింపబడవని గ్యారంటీకై చర్యలు తీసుకోవాలన్న ఇటలీ సవరణ 68-20 ఓట్ల తేడాతో వీగిపోయింది. దీనివిమ్మట రష్యా తాను తేదలచుకున్న మరో సవరణను ఉపసంహరించుకుంది.

గ్రామరక్షణ దళాలు

గౌహతి, డిసెం 13

అస్సాం రాష్ట్రంలో గ్రామరక్షణ దళాలు నిర్వహించబడుతవి. పోలంగా ఏలు పరిధిలో గ్రామప్రజలకు శిక్షణనివ్వబడుతుంది. అయితే ఈ గ్రామరక్షణ దళాలకు యూనిఫారం ఇవ్వబడదు.

బర్మాతో దీర్ఘకాలిక వాణిజ్య ఒప్పందం

రంగూన్‌కు ఒక భారతీయ ప్రతినిధి వర్గం

న్యూఢిల్లీ, డిసెం 12

బర్మా ప్రభుత్వ ప్రతినిధులతో ఒక దీర్ఘకాలిక వాణిజ్య ఒప్పందం విషయమై సంప్రదింపులు జరిపే నిమిత్తం అయిదుగురు సభ్యులతోకూడిన అధికారిక ప్రతినిధివర్గం ఈ నెల 15 వ తేదీన బయలుదేరి రంగూన్ వెళ్ళనున్నది. ఈ ప్రతినిధి వర్గానికి కేంద్ర వాణిజ్య వ్యవసాయ మంత్రిత్వశాఖ అధీనంలో ఆహారవిభాగం కార్యదర్శి శ్రీ వి. శంకర్ నాయకత్వం వహిస్తున్నారు.

సరిహద్దు వివాదంపై ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెం 12

"చైనా ఏకపక్షముగా అమలు పరచదలిచిన యుద్ధవిరమణను ఆటంక పరచాలని భారతదేశం అభిలషించడంలేదు. అయితే ముందేమి జరుగుతుందని చైనాకు గ్యారంటీలేమీ ఇవ్వలేదు. ముందు వ్యవహారమంతా అప్పటి పరిస్థితుల పరిణామాలనుబట్టి ఆధారపడి ఉంటుంది" అని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

చైనా దళాలు తొందరలో దక్షిణముగా కేంద్రీకరించబడుతున్నాయన్న వదంతుల్ని ప్రధాని శ్రీ నెహ్రూ ఖండించారు. ఉపసంహరించబడుతున్న కొన్ని సేనలు అక్కడ కేంద్రీకరించబడినవేమో, అయినా యీ ప్రశ్నలు కల్పితమైన ఆశాభావ్యదము కష్టము అని శ్రీ నెహ్రూ అన్నారు.

వివాతులైన మనసైనికుల సంఖ్య

అక్టోబరు 20 నుండి డిసెంబర్ 10 వరకూ నేఫారంగములోను లడాక్ రంగములోనూ కూడా యుద్ధములో మరణించిన మన సైనికుల సంఖ్య 197 అని శ్రీ నెహ్రూ రాజ్యసభలో నేడు ప్రకటించారు. వారిలో 11మంది అధికారులు, 18 గురు జూనియర్ కమీషన్ అధికారులు ఉన్నారు. గాయపడినవారు 291 మందికలరనీ లెక్కలు తేలినవారు 5వేలకుపైగా ఉన్నారనీ కూడా శ్రీ నెహ్రూ వివరించారు. ఇప్పటివరకూ సేలా తొందరలోనూ గాలు నుండి తేజపూరుకు 9811 మందిచేరారు. వాలాంగ్ రంగముండి మరో 1 వేల మంది చేరారు. ఇంకా కొంత మంది రాగలరని తెలుస్తున్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

చైనా యుద్ధ విరమణ ప్రతిపాదన పై ఇండియా నిర్దిష్టవిధానాన్ని తాను సోమవారంనాడు లోకసభలో చేసిన ప్రకటనలో స్పష్టము చేశానని యీలోగా అన్ని విధాలా భారత రక్షణ శక్తిని పటిష్టము చేయడము జరుగుతుందనీ శ్రీ నెహ్రూ ప్రకటించారు.

సరిహద్దు సమస్యను శాంతియుతముగా పరిశీలించాలంటే ముందుగా చైనా వెనక్కుపోయి 8 నాటి స్థానాలకు వెళ్ళిపోవాలన్నది ముఖ్యాంశం అని శ్రీ నెహ్రూ తిరిగి స్పష్టము చేశారు.

హేగ్ కోర్టుకు సరిహద్దు వివాదము నివేదించాలన్న తన ప్రస్తావన మన పెర్కొని శ్రీ నెహ్రూ ఇండియా, చైనాలు రెండూ ఆమోదిస్తేనే హేగ్ కోర్టుకు నివేదించడము జరుగుతుందనీ ఇందు పై ఏకపక్ష నిర్ణయము లాభం లేదనీ అన్నారు.

కాశ్మీర్ సమస్య

ఇండియా చైనా సరిహద్దు సమస్య ఎంత పెద్దసమస్య అయినప్పటికీ న్యాయ నిర్ణయానికి తీర్పుకు వదలవచ్చు. కాని కాశ్మీరు సమస్య అలా వీలులేదు. అసలు కాశ్మీరు సమస్యలో సరిహద్దు లేమిటి అన్నవివాదమేలేదు అని శ్రీ నెహ్రూ స్పష్టపరిచారు.

పార్లమెంటు అనుమతితో చైనా-ఇండియా సరిహద్దు వివాదము హేగ్ కోర్టుకు నివేదించేట్లయితే అది సరైనదని కాగలదనీ ఇదే ప్రవర్తనాలిపాయము అని కూడా శ్రీ నెహ్రూ అన్నారు

తేజపూరు ప్రజలు ఉత్సాహముతో వారికిస్తున్న సలహాలన్నీ పాటిస్తున్నారనీ అక్కడి సేనలు పటిష్టముగా నిలుస్తున్నాయనీ ఆ స్థానం ప్రభుత్వము చక్కగా నిర్వహిస్తున్నదనీ శ్రీ నెహ్రూ ప్రస్తావించారు.

ఎగుమతి సరుకుల ఉత్పత్తి ఖర్చు తగ్గింపు

కార్యక్రమ పరిశీలనకు ప్రవీణుల సంఘం

న్యూఢిల్లీ, డిసెం 12

ఎగుమతయ్యే సరుకుల ఉత్పత్తిఖర్చులరగ్గింపునకు కార్యక్రమాలను రూపొందించేందుకు గాను వ్యాపారమండలి సిఫార్సుపై భారత ప్రభుత్వం ఒక ప్రవీణుల సంఘాన్ని నియమించిందని కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వశాఖ యీరాత్రి ప్రకటనలో తెలియజేసింది.

అందులో యింకా యీ వివరాలున్నాయి:

"ఈసంఘానికి డా॥ ఎస్. టి. కురియన్ పూర్తికాలిక అధ్యక్షులు. ప్రభుత్వశాఖ సంఘానికి తెచ్చిన డా॥ ఎస్. ఆర్. సేన్ యీ సంఘంలో సభ్యులు.

ఈ సంఘం పనిలో తోడ్పడేందుకు ఒక కార్టు ఎకౌంటెంటును నియమిస్తారు. ఒక పరిశోధనా కార్యాలయాన్ని నెలకొల్పుతారు.

ఈ సంఘం పరిశీలనాంశాలలో కొన్ని యివి:

1. భారత దేశంనుంచి విశేషంగా ఎగుమతి అవుతున్న సరుకులూ, పారిశ్రామికోత్పత్తుల తయారీఖర్చులను గురించి తీవ్రంగా పరిశీలన జరపడం.

2. ఎగుమతయ్యే సరుకుల, తయారీ వస్తువుల ఉత్పత్తి ఖర్చును నిర్ణయించే వివిధ అంశాలనుగురించి సమగ్రమైన పరిశీలనజరిపి, ఉత్పత్తిఖర్చులను తగ్గించేందుకుగాను ఒకవైపున కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకూ, మరోవైపున పారిశ్రామిక, వ్యవసాయ రంగాలకూ పాడియంశాలకూ సిఫార్సులు చేయడం.

3. అవసరమైతే, వివిధ పరుకుల, తయారీవస్తువుల ఉత్పత్తికి సంబంధించిన విధానాలూ, పద్ధతులూ పరిశీలించి, ఖర్చు తగ్గింపువిషయమై తీసుకోదగు చర్యలను గురించి ప్రభుత్వానికి రహస్య సిఫార్సులు చేయడం.

మొదట్లో ఈసంఘం కాకతీలాలు మూడెవస్త్రాలు, ఉన్నివస్త్రాలూ, కుట్టుమిషన్లూ, సైకిళ్ళూ-వీటిఉత్పత్తి ఖర్చులనుగురించి పరిశీలిస్తుంది".

యు. ఎస్. నుండి సోయా చిక్కుడునూనె దిగుమతి

భారతప్రభుత్వ ఆలోచన

న్యూఢిల్లీ, డిసెం 12

మనదేశంలో నూనెలు తీసేపరిశ్రమ కాటి అవోర నూనె ధరలు పెరగకుండాచేయడానికి వేరుపెనగనూనెకు విదేశాలకు యెక్కువ యెగుమతిచేసేందుకు గాను యునైటెడ్ స్టేట్సునుండి అధిక మొత్తములో సోయా చిక్కుడు నూనెను దిగుమతి చేసుకోవాలని భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

పరిశ్రమల మంత్రి శ్రీ నిత్యానంద కానుంగో నేడు ఈ అంశాన్ని వెల్లడి చేశారు. సోయా చిక్కుడు నూనెను వనస్పతి తయారీకి వాడవచ్చును. ప్రత్తి గింజలనుండి నూనె తీసే పరిశ్రమ గూడా అభివృద్ధి పరచ బడుతుందని ఈ మంత్రి తెలిపారు.

భారత సైనిక శక్తి పెంపొందింపు

శిక్షణ సౌకర్యాలు విస్తరింప బడినవని రక్షణ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, డిసెం 12

మన సైనికశక్తి తగిన విధముగా పెంచబడుతున్నదనీ, మారిన పరిస్థితులకు అనుగుణముగా సైనిక శిక్షణ అవకాశాలు విస్తృతంచేయబడినాయని రక్షణ మంత్రి శ్రీ వై.బి. చ్యవన్ కొందరు కాంగ్రెసు ఎం.పి. లకు తెలిపారని తెలుస్తున్నది.

ఈ సరిహద్దుదేశ రక్షణకు అవసరమయిన చర్యలు తీసుకోబడినవని మన సైనిక దళాలు పూర్వంకన్నా ఇప్పుడు అధికముగా సాయుధంచేయబడినవని ఉత్తర సరిహద్దులోని మధ్యవిభాగరక్షణకు గూడా తగు శ్రద్ధ తీసుకొనుచున్నదని శ్రీ చ్యవన్ ఈ ఎం.పి. లకు హామీ యిచ్చారు. నేడు దాదాపు 20 మంది సరిహద్దు జిల్లాల ఎం.పి. లు రక్షణ మంత్రిని కలసి తమ ప్రాంతాల రక్షణ సమస్యల చర్చించారు.

మాజీ సైనికులు తగు విధంగా ఉపయోగించుకోవాలని ఈ సభ్యులుచేసిన సూచనను రక్షణమంత్రిఅంగీకరించారు అయితే ఈ సందర్భంగా విశదాలు రూపొందించాల్సి ఉన్నదన్నారు. ప్రజలలో ధైర్యాన్ని ఉత్సాహాన్ని ఉద్దీపింపచేసి దేశరక్షణలో రెండవశ్రేణి నిర్మాణానికై సరిహద్దు జిల్లాలలో అధికసంఖ్యలో లోక సహాయక సేన శిక్షణ శిబిరాలు తెరువబడుతాయని శ్రీ చ్యవన్ తెలిపారు.

సరిహద్దు ప్రాంతాలలోని రోడ్ల రక్షణ విషయమైతగు శ్రద్ధతీసుకోబడుతుంది.

లాలువాల్, డిసెం 12

బ్రిటిష్ దూరప్రాచ్య పదాతిదళాల కమాండర్ జనరల్ సర్ నిగెల్ పాయెట్, తమ దళాలు కాలా తెలియెట్, లింబాంగ్, లావాస్‌లను స్వాధీనం చేసుకున్నాయని ఉత్తరోత్తరా, యోలోనివిస్థలం తుది ముట్టించబడిందని తెలిపారు.

తమ సైనికులు పేరియామూనె పట్టణాన్ని స్వాధీనం చేసుకున్నారని ఒక కైలుమ్యాపం ఇంకా తిరుగుబాటుదారులచేతుల్లోఉన్నదని వీరుగూడాలించారు

ఉస్మానియా యూనివర్సిటీ

స్నాతకోత్సవ సంప్రదాయముగా 18వ తేదీనాడు లోకేమండి సికింద్రాబాద్ స్టేషన్ మండి పాయంత్రము 8 గంటలకు రాను పోను ప్రత్యేకరైళ్ళు ఆర్. టి. సి. నిర్వహిస్తుంది.

మోటారుబండ్ల పన్ను సమగ్ర బిల్లుపై అసంపూర్ణ చర్చ

హైదరాబాద్, డిసెంబర్ 12

మోటార్ బండ్లపై పన్నువిధింపు బిల్లుపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడు అసంపూర్ణ చర్చ జరిపింది.

రవాణా మంత్రి శ్రీ వి.వి. గురుమూర్తి ప్రతిపాదింపబడిన యీబిల్లు ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలందు అమల్లోయున్న చట్టాలను సమన్వయ పరచుట కుద్దేశించబడింది.

ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలందు మోటారుబండ్లపై విధింపబడుచున్న పన్నువేర్వేరుగా యున్నదని, ప్రత్యేకంగా, వరోధంగా విధింపబడుచున్న వివిధ పన్నులనుకలిపి రాష్ట్రమంతటికి సమగ్ర శాసనాన్ని తయారు చేయు వుద్దేశంతో ప్రస్తుత బిల్లుకయారు చేయబడిందని బిల్లును ప్రతిపాదిస్తూ మంత్రి వెల్లడించారు.

శ్రీయుతులు కె. వి. నారాయణ రెడ్డి, గౌతు లచ్చన్న, వి. విశ్వేశ్వర రావు, నాదిలాల్ గోపాల కృష్ణయ్య, వి. ధర్మభిక్షం, సి. జాలిరెడ్డి ప్రభృతులు బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొని పెక్కు సూచనలుచేస్తూ తెలంగాణ రాయలసీమ ప్రాంతాలలో పన్నును తగ్గించాలని కోరారు.

రెండులక్షల టన్నుల ముడిచక్కెర ఉత్పత్తి

కలకత్తా, డిసెంబర్ 12

1962 - 63 లో మన దేశములోని మువ్వదిపంచదార ఫ్యాక్టరీలు రెండు లక్షలటన్నులముడిపంచదారనుఉత్పత్తి చేయగలవు. ఇప్పుడు 29 వేల టన్నుల ముడి చక్కెర ఉత్పత్తి అవుతున్నది. ముడి చక్కెర ఉత్పత్తిచేసే 14ఫ్యాక్టరీలలో ఐదు తమ నిర్ణీత కోటాను ఉత్పత్తి చేస్తున్నాయి. తొమ్మిది ఉత్పత్తిలక్ష్యాన్ని అందుకుంటున్నవి.

దేశరక్షణకు మీ సర్వశక్తులూ కావాలి

రక్షణనిధికి రూ.9వేలకు పైగా సమర్పణ

నిజామాబాదు బీడీఉత్పత్తిదార్లదే

నిజామాబాద్, డిసెం 12

నిజామాబాదు పట్టణ రక్షణ మిటీ సభ్యులు శ్రీయుతులు కె. వి. గంగాధర్, ఎ కిషన్‌దాస్, బంకట్‌లాల్ ప్రభృతులు బీడీల ఉత్పత్తిదారులు శ్రీ మహాశయ్ దేశాయ్ సహకారంతో యీ ప్రాంతపు బీడీ ఉత్పత్తిదార్లనుంచి రక్షణనిధికి రూ. 9,602 లు వసూలు చేశారు. విరాళాలు యిచ్చినవారి పేర్లు యివి: పాల్లీ వగైరీ అండ్‌కో రూ. 5 వేలు, దేశాయ్ బదర్సు రూ. 2 వేలు. హీరాలాల్ ప్రభూరాం అండ్ కో రూ. 1501 లు, యం. యం. అండ్ కంపెనీ రూ. 1101 లు నిజామాబాదు పట్టణ రక్షణ కమిటీ సభ్యులు 15 రోజులలో రక్షణ నిధికి రూ. 5 లక్షలు సేకరించగలరని భావించబడుచున్నది.

ఎ. ఎస్. ఎస్.

భగవద్గీతా తామ్రపత్ర గ్రంథం

రాష్ట్రపతికి బహూకరణ

న్యూఢిల్లీ, డిసెం 12

దాదాపు మణుగు బరువు ఉండగల 150 రాగి రేకుల మీద లిఖించబడిన భగవద్గీతను త్వరలో రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌కు బహూకరిస్తారు. అఖిల భారత మానవసేవా సంఘం ఈ భగవద్గీతను రాష్ట్రపతికి ఇచ్చి అది రక్షణ మంత్రికి పంపాలని కోరదలిచింది. కురుక్షేత్ర యుద్ధంలో అర్జునునికి గీతాబోధ అవసరమైనట్లే యీ వాడుకూడా రక్షణ మంత్రికి గీతాకర్తవ్య బోధ అవసరమని మానవ సేవా సంఘం భావిస్తున్నది.

ఈ భగవద్గీతా తామ్రపత్ర గ్రంథం రూ. 8 వేలు ఖర్చుతో తయారు చేయబడు తున్నదట.

కేంద్రఆర్థికమంత్రికి 12వేల రక్షణనిధి సమర్పణ

న్యూఢిల్లీ, డిసెం 12

నిన్నపాయంత్రం మోదీగేట్ ప్రాంతంలో జరిగిన బహిరంగసభలో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయికి 12 వేల రూపాయల నగదు, బంగారు గాజులు, బంగారు ఉంగరాలు, ఇతర ఆభరణాలు లభించాయి.

పైవా పెదిరింపులకు, రాజీ ప్రతిపాదనలకు ఇండియా యేమీలొంగదని శ్రీ మురార్జీదేశాయి యీ సమావేశంలో వివరించారు.

చైనా దళాల ఉపసంహరణ

ఉత్తర దిశగా పోతున్నదట

ప్యారిస్, డిసెం 12

చైనా పరిహద్దు రక్షణ దళాలు కొండెలా నుండి డిసెంబరు 9న ఉపసంహరించుకొన్నారని నవ చైనా వార్తా సంస్థ ద్వారా తెలుపబడింది. ఈ దళాలు లాఫీ, టోలంగ్ వంతెన, రూపాపు టుంగ్ వంతెనల నుండి ఉపసంహరించుకుంటూ ఉత్తర దిశగా వెళ్ళారట.

సింధునదిలో బోటు ప్రమాదము

కరాచీ, డిసెంబర్ 12

మొన్న సింధుప్రాంతంలోని పుట్టన్ గ్రామం సమీపాన సింధు నదిలో పోకబోటు కల్లలిందులై పోయి 30 మంది తనిపోయారని భావించ బడుతున్నది. 15 శవాలు దొరికాయట.

10వ సంయుక్త వారం
రాజలక్ష్మి ప్రొడక్షన్స్:
రక్త సంబంధం
దర్శకుడు: వి. మధుసూదనరావు
సంగీతం: ఘంటసాల
కమల్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
ప్యారడైజ్ - సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.
—ఉస్మాన్ ఇండియా రిలీజ్.

నేడు
సా॥ 3-30 గం॥
ప్రత్యేక మ్యాట్నీ
భాగ్యరేఖ
డా॥ ఎస్. టి. రామారావు, జమున, రేలంగి, జానకి, సూర్యకాంతం.
ప్రభాత్
హైదరాబాద్

శుభకృత్ సం॥ మార్గశిర బ॥ పెదియ పి 11.23 ఆర్ద్రి ఉ 8-59 రా వ 8-58 మొ॥ 10-28 వరకు
(శాలివాహన శకము: 23-9-1884)
18-12-1962 గురువారము

"మునులఋణ మధ్యయనమున ననిమిషుల ఋణంబు క్రతువున నతిథి ఋణంబు పూజఁ దీర్చునది శ్రాద్ధమునఁ బితృదేవతల ఋణంబు నరుల ఋణము రంజన వ్రతమున."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్ నెం. 35280
18 డిశంబరు 1962
గురు వారము

హెచ్. యస్. సి. పరీక్షా ఫలితాలు

—(0)—

ఇటీవల ప్రకటితమైన హెచ్. యస్. సి. పరీక్షా ఫలితాలు మిక్కిలి అసంతృప్తికరముగ, నిరుత్సాహకరముగ నున్నవని చెప్పవలసి వచ్చుచున్నది. ఈ ఫలితాలు విద్యార్థులకు నిరాశ కలిగించినవని ప్రత్యేకముగ చెప్పవలసిన పనిలేదు; కాని విద్యార్థుల కంటెను యెక్కువగా విద్యావిషయాలతో సంబంధమున్నవారికి యీ పరీక్షా ఫలితాలు మరింత విరాళాజనకంగా కనుపించుచున్నవని మా అభిప్రాయము. ఇప్పుడు ప్రకటితమైన ఫలితాలు మొన్నటి అక్టోబరులో జరిగిన హెచ్. ఎస్. సి. పరీక్షలవి; ఇది సప్లిమెంటరీ పరీక్ష అన్నమాట. అంటే యీ సప్లిమెంటరీ పరీక్షలో కూర్చున్న వారందరును ఇంతకుముందు జరిగిన మొదటి పరీక్షలో అనగా మార్చినెలలో జరిగిన పరీక్షలో కూర్చుని నెగ్గ జాలని వారన్న విషయము గమనించవలసినది. మొదటి పరీక్షలో కూర్చొని ఉత్తీర్ణులు కాక పోయినచో కనీసము రెండవ పరీక్షలో నైనను ఉత్తీర్ణులు కావలసియుండును; పరీక్షకు కూర్చున్న వారందరు ఉత్తీర్ణులు కాకపోయినప్పటికిని అత్యధిక సంఖ్యాక విద్యార్థులైనను పరీక్షలో నెగ్గవలసి యుండును. అయితే యీసారి పరీక్షా ఫలితాలను పరిశీలించినచో పైన ఉదాహరించినది యేదీ జరుగలేదన్న సంగతి స్పష్టమగుచున్నది.

అక్టోబరులో జరిగిన హెచ్. ఎస్. సి. పరీక్షలో మొత్తము 10,848 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలియుచున్నది. ఇందులోనుండి ప్రథమశ్రేణిలో నెగ్గినవారు పట్టుమని పదిమంది గూడలేరు. రెండునూర్ల డెబ్బది యారుగురు విద్యార్థులుద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులు కాగలిగినారు. తృతీయ శ్రేణిలో పదకొండు నూర్ల పదకొండుమంది, కంపార్టుమెంటల్‌గా దాదాపు మరొక పద మూడు నూర్ల మంది పరీక్షకు మండ బయట పడగలిగినారు. ఇందులోను సెకండరీ బోర్డు వారు కనికరించి, రూల్సును సడలించి, గ్రేస్ మార్కులు యిచ్చుటవలన గట్టెక్కినవారు చాలమందియని గూడ తెలియుచున్నది. ఇంత కష్టపడితే మొత్తము పరీక్షకు కూర్చున్న వారిలో నూటికి ఇరవై అరుగురు మాత్రమే హయ్యర్ సెకండరీసర్టిఫికెట్లకు అర్హులుగా ప్రకటించ బడినారు; పరీక్షా ఫలితాలు చాల అసంతృప్తికరంగా ఉన్నవని యీ అంకెలే నిరూపించుచున్నవి; ఇందుకు కారణాలు యేమిటో అన్న జిజ్ఞాస కలుగక తప్పదు.

మొదటి కారణము విద్యార్థుల అశ్రద్ధ, అసమర్థత యని చెప్పుట మామూలు విషయమే ఇంతకంటెను బలీయమైన కారణాలు మరికొన్ని ఉండకతప్పవు. మాకు తెలిసినంతవరకు, మాకు అందుచున్న సమాచారము ప్రకారము పాఠశాలలలో విశేషించి ప్రభుత్వ పాఠశాలలలో విద్యాబోధన సక్రమముగా జరుగుటలేదు. ఈ కారణము చేతనే యెంతడబ్బు ఖర్చు అయినప్పటికిని ఫరవాలేదని చాలమంది తల్లిదండ్రులు తమ బాలబాలికలను ప్రయివేట్ పాఠశాలలకు పంపించుట జరుగుచున్నది. కాని యిది అందరికిని సాధ్యమయ్యే పనికాదు. అదిగాకుండా ప్రజల డబ్బుతో నడుపబడుచున్న ప్రభుత్వపాఠశాలలు ప్రజల అవసరాలను తీర్చక పోయినచో వాటిమీద ఖర్చు పెట్టుచున్న డబ్బు వృథాయగుచున్నట్లేగదా. అజాగళస్తనవాలవలె ప్రభుత్వ పాఠశాలలు పరిణమించుట మిక్కిలి విచారకరము. విద్యాశాఖాధికారులు ప్రభుత్వ పాఠశాలల సక్రమ నిర్వహణపట్ల యేమైనా శ్రద్ధ తీసుకుంటున్నారాయనిమాఅను మానము. ప్రభుత్వ పాఠశాలల అధోగతిని గురించి పట్టించుకునే వారే లేరని తెలియుచున్నది; నగరములోని పాఠశాలలకు సంవత్సరాని కొకసారైనా విద్యాశాఖాధికారులు వెళ్ళి తనిఖీచేయుటలేదని చెప్పబడుచున్నది. నగరములోని పరిస్థితియే యీ విధముగానున్నచో యిక జిల్లాలలోనిపరిస్థితి మరింత నికృష్టముగా నుండియుండవచ్చును. ఇటువంటి పాఠశాలలలోనుండి బయటికి వచ్చిన విద్యార్థులు నూటికి ఇరవై మంది ఉత్తీర్ణులైనా ఆశ్చర్యము లేదు; ఈవిద్యార్థులు విశ్వవిద్యాలయస్థాయికి వెళ్ళి ఉన్నతమైన కృషి జరుపగలరని ఆశించుట గూడ అర్థరహితమే, ఈ పరిస్థితిని గూర్చి ప్రభుత్వవిద్యాశాఖ యేమనుకొంటున్నదో తెలుసుకొనవలసియున్నది.

అగ్నిపర్వతపు వేడితో నడిచే విద్యుత్ కేంద్రం

మాస్కో డిసెం 12

కంచత్కా ద్వీపకల్పంలో దక్షిణాన వున్న పౌతెత్కా నదిమీద అగ్నిపర్వతపు వేడితో నడిచే విద్యుత్ కేంద్రాన్ని నిర్మించటం 1958 లో ప్రారంభమౌతుంది. 5,000కిలోవాట్ల విద్యుత్ కేంద్రపు యీ ప్రాజెక్టు అవుడే ఆమోదింప బడింది.

800-600 మీటర్ల లోతు వరకు బోర్వేసినీరు, ఆవిరుల సహాయంతో యీ టర్బయిన్లు పనిచేస్తాయి. ఇందుకోసం అప్పుడే ఇరవై బావులు త్రవ్వబడ్డాయి. నావమా సంఖ్యరవై నెంటి గ్రీడు డిగ్రీలు, వత్తిడి పదు ఎట్మస్ఫియర్లు ఉండే అంతర్లోతు నుంచి యీ బావులు త్రవ్వబడ్డాయి.

మొదట్లో యీవిద్యుత్ కేంద్రాలు స్థానిక పరిశ్రమలకు కావలసిన విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తాయి. తర్వాత పెట్రో పోస్లో విస్కీలాంటి పెద్దనగరాలకుకూడా విద్యుచ్ఛక్తి సంపరా చేయబడుతుంది.

తేజ్‌పూర్‌కు 9677 మంది రాక

తేజ్‌పూర్, డిసెం 12

సేలా, లోండిలా రంగాలమండి తేజ్‌పూర్‌కు దాదాపు 9677 మంది నెనికులు చేరారు.

ఇండియాకు ఇతోధిక విదేశీ సహాయం

ప్రపంచ స్వేచ్ఛాప్రియ రాజ్యాలకు

అవరిల్ హారిమన్ విజ్ఞప్తి

వాషింగ్‌టన్, డిసెం 12

భారత దేశానికి యీవాడు ఇతోధిక విదేశీసహాయం అవసరమనీ లేకుంటే భారతాభివృద్ధి ప్రణాళికలన్నీ నిలిచిపోతాయనీ అమెరికా స్టేట్ శాఖ అసిస్టెంట్ కార్యదర్శి అవరిల్ హారిమన్ నిన్న ఒక బ్రాడ్‌కాస్టు ఇంటర్వ్యూలో తెలిపాడు.

వాయిస్ ఆఫ్ అమెరికా కార్యక్రమాల భాగంగా యీ బ్రాడ్‌కాస్టు జరిగింది.

భారతాభివృద్ధి ప్రణాళికలకు ఇప్పుడు సహాయమిస్తున్న దేశాలు ఆ సహాయాన్ని విస్తరిస్తాయని తాను నమ్మానని హారిమన్ అన్నాడు.

ఇంతకూ ఇండియాకమ్యూనిస్టుప్రభావాన్ని ఎదుర్కొంటున్నది. ఇప్పుడది అగ్నిగుండంలో ఉన్నది. ప్రపంచంలోని స్వేచ్ఛా రాజ్యాలన్నీ ఇండియాకు యీతరుణంలో చేయూతనివ్వడం ధర్మమని భావిస్తున్నామని హారిమన్ ప్రకటించాడు.

బ్రిటన్, మరికొన్ని కామన్వెల్త్ దేశాలూ ఇండియాకు తమ సహాయాన్ని అధికం చేయడానికి ఒప్పుకున్నాయి. జపాన్, పశ్చిమజర్మనీ, ఇటలీ మున్నగుదేశాలు కూడా తమ సహాయాన్ని విస్తరిస్తాయని ఆశిస్తున్నానని హారిమన్ అన్నాడు.

రైవాతో సంప్రదింపులద్వారా ఒక ఒప్పందానికిరావచ్చునని భావించే వారందరికి రైవా దండయాత్రకమ్మువిప్పయిందని హారిమన్ ప్రస్తావించాడు.

కాశ్మీర్ సమస్యను గురించి ప్రశ్నకుజవాబిస్తూ పరిష్కారాపేక్షం కాని అనేకసమస్యల్లో కాశ్మీర్ ఒకటి అయినప్పటికి దాని పరిష్కారం ఇండియాకు- పాకిస్తానుకు కూడా లాభకరంకాబట్టి అదిపరిష్కారం కావాలి అని హారిమన్ అన్నాడు.

గాంబియాకు స్వాతంత్ర్యం

ఇవ్వడానికి బిటన్ సంసిద్ధత

లండన్, డిసెం 12

పశ్చిమాఫ్రికాలోని తనకుదిగువాలని గాంబియాకు స్వాతంత్ర్యం ఇవ్వడానికి బ్రిటన్ సిద్ధపడగలదని కామన్వెల్త్ కార్యదర్శి డంకన్ సాండిస్ నిన్న అన్నారు. ఇందుకై పొరుగున గల సెనెగల్‌తో ఒక పార్శ్వశాసనాధి పత్య రాజ్యంగా చేరడానికి గాంబియా సంతృప్తి కరమైన ప్రాతిపదిక కుదుర్చుకోవాలని ఆయన పేర్కొన్నాడు.

సారవాక్‌లో అరెస్టులు

బ్రూనీ, డిసెంబర్ 12

సారవాక్‌లోని అనేక ప్రాంతాల నుండి పోలీసులు పలువుర్ని అరెస్టు చేశారు. పోలీసులెందరని అరెస్టుచేసినది తెలుపలేదు. సారవాక్ యునైటెడ్ పీపుల్స్ పార్టీ కేంద్ర కమిటి సభ్యుడుచాంగ్ మెంగ్ కూడాఅరెస్టయినట్లు కుచింగ్ నుండి వార్త అందింది.

కుచింగ్‌లోని సిన్ కెన్ పావు, సిబూలోని మిన్ ఛాంగ్ పావు అను రైవా వార్తాపత్రికలు గతరాత్రిమూసివేయబడ్డాయి.

భూమివితరణ

హైదరాబాద్, డిసెం 12

కడప జిల్లాలో నవంబరు మాసంలో రాజంపేట తాలూకాయందు భూదాన సేకరణ వల్ల లభించిన 246 ఎకరములు భూమిని 278 మంది పేద వారికి పంచబడినది.

యీ భూమి 177 మందికి భూదాతల నుండి లభించినది.

జోర్డాన్ రాజ్యాంగం

రిఫరెండంలో 95 శాతం ప్రజల సమర్థన

రాంబ్, డిసెం 12

జోర్డాన్ రాజు, రెండవ హుస్సేన్ తయారు చేయించిన కుసాయిదా రాజ్యాన్ని గత శుక్రవారం జరిగినది రిఫరెండంలో 95 శాతం ప్రజలుఆమోదించారని తెలుస్తున్నది.

జోర్డాన్ సుప్రీంకోర్టు అధ్యక్షుడు అహ్మద్ హమియారీ నిన్న పలికాల్ని కాల్చి చెల్లడించాడు. రాజ్యాంగం ముసాయిదాకు అనుకూలంగా 8919787మంది వ్యతిరేకంగా 118199 మంది ఓట్లు వేశారట. చెల్లని ఓట్లు మొత్తం 72722 ఉన్నాయి.

జునాగఢ్ జిల్లా వసూళ్ళు

జునాగఢ్, డిసెం 12

జునాగఢ్ జిల్లాలో డిసెంబరు 10 వరకూ పేకరించబడిన రక్షణ నిధి మొత్తం 7 లక్షల 54వేల రూపాయలు కలిగి ఉన్నట్లు ప్రకటించ బడింది.

రిపబ్లిక్ పెరేడులో ఈసారిఎం.పి.లుకూడా

న్యూఢిల్లీ, డిసెం 12

ఈ సారి జనవరి 26న జరిగే రిపబ్లిక్ దినోత్సవాలందు విద్యాసాలల్లో పార్లమెంటు సభ్యులుకూడా పాల్గొంటారని తెలుస్తున్నది. నిన్న సాయంత్రం జరిగిన కాంగ్రెసుపార్లమెంటరీ సమావేశంలో ప్రధాని శ్రీ నెహ్రూ ఎంపిలకు యీ అవకాశం యిచ్చారట.

పెరేడు – మార్చ్‌పాస్టులు ప్రారంభమయ్యే స్థానం నుండి రాజపథ్ వరకు ఒక మైలుదూరంఎం.పి.లుఅందరూ ఒకవర్గంగా యీ విన్యాసంలో పాల్గొన గలరట.

అంతర్జాతీయ న్యాయశాస్త్ర భారతీయ సంఘం

అధ్యక్షులుగా శ్రీ వి. కె. కృష్ణ మీనన్ యెన్నిక

న్యూఢిల్లీ డిసెం 12

అంతర్జాతీయ న్యాయ శాస్త్రం భారతీయ సంమాధ్యక్షులుగ మూడేండ్ల (1962-65) కొరకు మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ యెన్నుకొబడ్డారు. శ్రీ జి. యస్. పాఠక్ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులుగా మంటారు.

ఢిల్లీ మేయర్ శ్రీ నూరుద్దీన్ అహమద్, కేంద్ర ప్రభుత్వ అడిషనల్ కార్యదర్శి డా॥ వాగేంద్ర సింగ్, విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ సలహాదారు డా॥ కె. కృష్ణారావు ఉపాధ్యక్షులుగా యెన్నుకోబడ్డారు. ప్రధాన కార్యదర్శిగా డా॥ జి. సి. ఛాగ్లా తిరిగి యెన్నుకోబడ్డారు. ప్రధాని శ్రీ నెహ్రూ యీ సంఘానికి పోషకులుగా నున్నారు.

శ్రీసంజీవరెడ్డిఆశ్చర్యం

శ్రీ నిజలింగప్ప ప్రకటనపై

హైదరాబాద్, డిసెం12

నదీజలాల విషయంలో 1951 ఒప్పందాన్ని రద్దుచేయాలని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప చేసిన ప్రకటనపట్ల తన ఆశ్చర్యాన్ని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీసంజీవరెడ్డి వ్యక్తపరిచారు.

భారత దేశంలో నిర్బంధింపబడిన చైనావారికి ఆహార పాకెట్లు

చైనా రెడ్ క్రాస్ సంస్థ పంపనున్నట్లు వార్త

పారిస్, డిసెం 12

భారతదేశంలో నిర్బంధింపబడిన చైనా పౌరులకు 20,000 ఆహార పాకెట్లను అంపుటకు చైనా రెడ్ క్రాస్ సంస్థ తలపెట్టిందని నవచైనా వార్తా సంస్థ ప్రకటించినట్లు పెకింగ్ రేడియో తెలిపింది.

ఒక్కొక్కటి 3 కిలోల బరువుగల యీ పాకెట్లు విమానంలో కలకత్తా చైనా ఢిల్లీకైనా అందబడాయనే ప్రతిపాదన భారత రెడ్ క్రాస్ సంస్థకు కేబుల్ ద్వారా గత రాత్రి తెలుపబడిందని, ఆహార పాకెట్లను యెచటికంపాలో యింకా జవాబు రాలేదని రేడియో వెల్లడించింది.

ఆంధ్ర నాటక కళా పరిషత్తు

వార్షికోత్సవాలు రద్దు: ఫిబ్రవరిలో మాత్రం పోటీల నిర్వహణ

హైదరాబాదు, డిసెం 12

ఈ నెల ఆఖరు వారంలో జరగాల్సి ఉన్న ఆంధ్ర నాటక కళా పరిషత్తు 28 వ వార్షికోత్సవాలు జాతీయ అంతరాష్ట్ర పరిస్థితివల్ల రద్దు చేయబడ్డాయి. అయితే ఆంధ్ర వ్రేదేశ్ నాట్య సంఘం ఆధ్వర్యాన ఆహ్వాన సంఘంవారు 7 నాటకాలను 8 నగరాలకు ప్రదర్శించడానికి ఫిబ్రవరి 9 నుండి 13 వరకు పోటీలు నిర్వహిస్తారు. దానిపై వచ్చిన ఆదాయం జాతీయరక్షణ నిధికి యివ్వబడుతుంది. ఆ ప్రదర్శనలకు వచ్చే నాటకాలు నాటకాలు కళా పరిషత్తు పోటీలకు ఎంపిక చేయబడినవే.

ఎరువులు చల్లడానికి ఉపయోగపడే హెలికాప్టర్

న్యూఢిల్లీ, డిసెం 12

వ్యవసాయపనులకు ఉపయోగపడే హెలికాప్టర్ మొదటిసారిగా ఎరువు చల్లడానికి ఉపయోగపడే యంత్రంగా మార్చటానికి ఉపకరించే పరికరాలను లింకన్ పైర్‌లోని వ్యవసాయ ఇంజనీరింగు సంస్థ రూపొందించింది.

ఇతర విమానాలకు హెలికాప్టర్ కావలసి వస్తే సులభముగా యీ పరికరాలను విడతీయవచ్చు హెలికాప్టర్‌లోముందు భాగాన ఉండే బోర్డుమీదనుంచి ఎరువు "విసరు" యంత్రభాగందగ్గరకు వెళుతుంది. గిరగిరా తిరుగుతూండే పీపా మీదుగా వెళ్ళి వెళుతుంది ఎరువును చల్లడంఅయిన తర్వాత యథాస్థానానికి వస్తుంది. పెద్ద పెద్ద క్షేత్రాలలో త్వరగా ఎరువుచల్లడానికి బాగా ఉపయోగపడుతవి ఈ పరికరాలు.

పత్తిపంటకు కొత్త ఎరువు

పత్తిపంటకు అధికముగా వేసే కొత్త ఎరువును రష్యాలోని ఉజ్బెక్ రసాయనిక శాస్త్రజ్ఞులు తయారుచేశారు.

ఈ ఎరువు నీటిలో కరగదు, చెమ్మను, పీల్చుకోదు. దీనిని రెండేళ్ళకొకసారి మట్టిలో వెయ్యాలి. ఈ ఎరువులో వున్న నత్రజనిని (ఇది ఎమోనియమ్ నైట్రేటులో వున్నంత వుంటుంది) చెట్టు క్రమముగా పూర్తిగా పీల్చుకుంటాయి.

దీనిని ఎక్కువగా ఉత్పత్తిచేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

దీని పాంపాదికపై పత్రజని, భాస్వరము, పొటాసియమ్‌లతో కూడిన ఒక మిశ్రమఎరువును తయారుచేయడానికి రసాయనిక శాస్త్రజ్ఞులు కృషి చేస్తున్నారు.

ఉష్ణప్రాంతాలకు ద్రవ నత్రజని ఎరువు

ఉష్ణశీతోష్ణవరణములో ద్రవరూపములో వుండే ఎరువులు అతి త్వరగా ఆవిరై పోతాయి. కాని కాలిఫోర్నియా మాన్ కులోస్ అనే కర్బోజ్ రసాయనిక శాస్త్రవేత్త ఒక కొత్తరకం ద్రవనత్రజని ఎరువును కనిపెట్టారు. దానిని ఉష్ణప్రాంతాలలో కూడా వాడవచ్చును. కోబాల్టు, మాంగనీస్, ఇనుము, తుత్తిభాగం బోరాన్‌ల వంటి పదార్థాలిఎరువులో వుంటాయి.

ఈ ఎరువు ఉష్ణప్రాంతమయిన చులోయలో జయప్రదముగా పరీక్షించబడింది. ఈఎరువులోని నత్రజనిని అన్నిరకాల పంటలు స్వీకరించగలవు. ఈ ఎరువును మొక్కజొన్న చేలమీద జల్లగా, పంట అదివరకటి కంటె 100 సెంట్నర్లు ఎక్కువయింది; ధాన్యము పంట సగటున 15 నుండి 21 శాతము వరకూ పెరిగింది.

కజక్‌స్థాన్‌లో ఖనిజ లవణాల నిధులు

పొటాసియమ్ ఎరువుల సుత్పత్తి చేయడానికి పనికివచ్చే ఖనిజ లవణాల నిధులు కజక్‌స్థాన్‌లో కనుగొనబడ్డాయి. ఇవి 650 చ.కిలోమీటర్ల ప్రాంతంలో వున్నాయి. ఇప్పుడు కజక్‌స్థాన్‌లో ఎరువుల పరిశ్రమకు అవసరమయిన ముడి పదార్థ సంపద అన్నీ వున్నాయి.

25 లక్షల వ్యయంతో దేవరకొండలో ఆముదం మిల్లు

ప్రతిపాదన కేంద్రానికంపబడుందని శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, డిసెం 12

రాష్ట్రంలో తరుచు కాటకపరిస్థితులకు గురవుతున్న ప్రాంతాల అభివృద్ధికై రాష్ట్రప్రభుత్వం తయారుచేసిన పైలెట్ పథకంలో నల్గొండ జిల్లా దేవరకొండలో ఆముదము ఉత్పత్తి మిల్లు నేర్పాటుచేయాలను ప్రతిపాదన కేంద్రానికిపంపబడిందని నేడుశాసనసభప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తెలియజేశారు.

రు. 35 లక్షలు ఖర్చు కాగల యీ మిల్లు స్థాపన ప్రతిపాదన కేంద్రానికి పంపబడిందని, భారత ప్రభుత్వము పైలెట్ పథకాన్ని ఆమోదిస్తే 1962-63 లో పథకం అమలు పరచ బడుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్రంలో నల్గొండ జిల్లా ఆముదం చాల పంటకు ప్రసిద్ధి. ఆముదము మిల్లుకు యీజిల్లాలో ముడిపదార్థాలు సమృద్ధిగా లభిస్తాయి కనుకనే దేవరకొండలో మిల్లు నేర్పాటు చేయాలని ప్రభుత్వం తలపెట్టిందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

రాష్ట్రంలో కాటకపరిస్థితులకు గురైనప్రాంతాల సమన్వయవధకంలో ఒక విభాగంగా లిథోఫోన్ పరిశ్రమను గూడ ప్రారంభించాలని కోరుతూ రాష్ట్రప్రభుత్వం కేంద్రానికొక ప్రతిపాదన పంపిందని, కేంద్ర మనుమతిస్తే యెచ్చట వెలకొల్పాల్సిన విషయము పరిశీలించబడుతుందని ముఖ్యమంత్రి ఒక ప్రశ్నకు తెలియజేశారు.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ యెక్కువ కాఫీతోటలను యేర్పాటు చేయాలను ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో యుందని ఆయన అన్నారు.

ఆంధ్రకు 226వేల కడుళ్లు

వర్తమాన ఆర్థిక సంవత్సరములో ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వము 226 వేల కడుళ్లను కేటాయించిందని శ్రీ టి విశ్వనాథం అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి చెల్లడించారు.

పరిశ్రమను స్థాపించ గల స్థోమత గల వ్యక్తులకు కంపెనీలకు కోటాలను కేటాయించు విషయమై ప్రభుత్వము సిఫార్సులు చేసిందని, ప్రభుత్వంచేసిన సిఫార్సులపై మొత్తంపై యింత వరకు 18 లైసెన్సులు మంజూరయ్యాయని ముఖ్యమంత్రి తెలిపారు

ముఖ్యమంత్రి మరొక ప్రశ్నకు జవాబిస్తూ 26,160 కడుళ్లతో ప్రస్తుతమున్న కనీస విభాగాలవిస్తరణకు 1961-62 లో లైసెన్సులు కేటాయించబడినవని రెండవ ప్రణాళికాకాలములో కడుళ్లనుప్రత్యేకంగా కేటాయించలేదని, అయినా తమాతన విభాగాలస్థాపనకు, ఒకశాఖవిస్తరణకు కేంద్రం లైసెన్సులిచ్చిందని, వీటి కడుళ్ళ సంఖ్య 67,100 అని తెల్పారు.

గత కొన్ని మాసాలలో మూలధనము వివరీతంగా పెరిగి కేవేశ శాస్త్రి కులకు యిబ్బంది కలుగుచున్నదని, అందువల్ల సరసమైన ధరలకు సూలును సరఫరా చేయాలను అంశాన్ని భారత ప్రభుత్వ టెక్స్‌టైల్ కమిషనర్ పరిశీలిస్తున్నారని ఇండస్ట్రియల్ సభ్యునకు పరిశ్రమల మంత్రి డా॥ లక్ష్మీ నర్సయ్య చెప్పారు.

62 ఆలోపతిక్ మందుల సంస్థలు

ఆంధ్రప్రదేశ్‌లో లైసెన్సు పొంది ఆలోపతిక్ మందులనుత్పత్తిచేయు సంస్థలు మొత్తంపై 62 వున్నవని. మందు చట్టంనిబంధనలకు లోబడి లైసెన్సు లీయబడినవని, మందుల నాణ్యతను ఆరోగ్య శాఖ పరిశీలిస్తుందని. మందుల పరిశీలనార్థమే కెమికల్ ఎగ్జామినర్ మొదలగు అధికారులున్నారని పేరొక సభ్యునకు ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ శివరామప్రసాద్ తెలియజేశారు.

ఎ. జి. కార్యాలయ విభాగము

హైదరాబాద్‌లో భవనం లభించనందున ఏ. జి. కార్యాలయంలోకొంత భాగం యింకా మదరాసులోనే పని చేయుచున్నదని శ్రీ తెన్నేటి విశ్వనాథంప్రశ్నకు ఆర్థిక మంత్రిజవాబిచ్చారు. విశాలాంధ్ర యేర్పడి 6 సంవత్సరాలయినా మద్రాసులో మకాం పెట్టి సుమారు 400 ఉద్యోగులకు కార్యాలయ భవనంగాని, వసతి గృహాలు గాని హైదరాబాద్‌లో లభ్యం కాలేదని మంత్రి చెప్పారు. ఈ విషయం కాగ్స్టాంట్, ఆడిటర్ జనరల్‌కు గూడ తెలుపబడిందని జవాబిచ్చారు.

శ్రీ వి. సుబ్బారావు ప్రశ్నకు ఆర్థిక మంత్రి జవాబిస్తూ రాష్ట్రంలో 899 క్షేత్రకార్మికసహకార సంఘాలు, కౌలుదార్ల సహకారసంఘాలు ఉన్నాయని తెలిపారు.

రాష్ట్రమంతటా మద్య నిషేధం

రాష్ట్రమంతట మద్య నిషేధాన్ని అమలుపరచుటకు, కార్మిక కేంద్రమండి రాష్ట్ర ప్రభుత్వానికి ఒక లేఖ అందిందని, మద్యనిషేధాన్ని అమలు పరిస్తే కేంద్రంయెన్నేండ్లు, యెంత మొత్తాన్ని నష్టపరిహారంగా చెల్లించేదీసూచించ లేదని, కాని నష్టము కలిగినచో కేంద్రం అదుకోగలదను హామీ యుందని శ్రీ గోపాలకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు ఎక్సైజుమంత్రి సమాధాన మిచ్చారు. ప్రభుత్వోద్యోగులకు గృహాలు

శ్రీ సుబ్బయ్య ప్రశ్నకుమున్సిపల్ వ్యవహారాల మంత్రి జవాబిస్తూ మధ్యతరగతి ఆదాయ వర్గాల ప్రభుత్వోద్యోగులకు 1962 లో హైదరాబాదులో 420 గృహాలను 10 ప్రాంతాలందు నిర్మించుటకు హౌసింగ్‌బోర్డు పథకాన్ని పెట్టిందని. ఇందు 158 గృహాల నిర్మాణము ప్రారంభమయిందని, మిగిలినవాటి నిర్మాణం త్వరలో చేపట్టబడునని చెప్పారు.

శాసనసమండలి సమావేశ అధ్యక్షవర్గం

హైదరాబాదు, డిసెం 12

శాసనమండలి శీతాకాల సమావేశాలలో మండలి అధ్యక్షులు ఉపాధ్యక్షులు సభలో లేని సమయంలో అధ్యక్షుని బాధ్యతలు నిర్వహించుటకై యీ క్రిందివారిని నియమించినట్లు మండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు శాసనమండలి నిన్నటి సమావేశంలో ప్రకటించారు. సమావేశ అధ్యక్ష స్థానానికి నియమితులైన వారి పేర్లు యివి శ్రీమతి వైజాన్ని పాటేగం, శ్రీయుతులు నివర్తి వెంకట సుబ్బయ్య, పింగళి రామకృష్ణయ్య కె. అదినేశవులు.

సర్వనాశన కళను ఆరాధించడం చైనావారికాలక్షేపం

స్టాంప్ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రస్తావన

హైదరాబాదు, డిసెం 12

"గత 30-40 దినాలుగా చైనా జీవితాన్ని అవగాహన చేసుకుంటే వాళ్ళకు సర్వనాశనం చేయడం ఒక కాలక్షేపంగా అవగతమౌతుంది. సర్వనాశన కళలో వారు నిష్ణాతులవుతున్నారు" అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న అమెరికా సాంస్కృతిక కేంద్రం లో స్టాంప్ ఫెస్టివల్‌కు ప్రారంభోత్సవం జరుపుతూ చెప్పారు.

ప్రతివారికి ఒక కాలక్షేపం ఉండాల్సిందే, ఆ కాలక్షేపం ప్రమాదరహితమైనదిగా ఉండాలి అని పేర్కొంటూ శ్రీ సంజీవరెడ్డి చైనావాళ్ళ కాలక్

వైజ్ఞానికంగా ప్రగతిని సాధించండి

కాకినాడ విద్యార్థుల సభలో రాష్ట్రమంత్రి శ్రీ పి. వి. హితవు

వరంగల్, డిసెం 12

నవభారతనిర్మాణానికయి జరుగుతున్న కృషిలో తమకార్యతను నిర్వహించుటకయి విద్యార్థులు వైజ్ఞానికంగాను భావసంపన్నులుగాను అభివృద్ధి చెందవలసిన అవసరమెంతయివున్నదన్న అభిప్రాయాన్ని రాష్ట్రమంత్రి శ్రీ పి.వి. వ్యక్తంచేశారు.

కాకినాడ హయ్యర్ సెకండరీ స్కూలులో యీ నెల 10 న జరిగిన వార్షికోత్సవాలకు రాష్ట్రసమాచార న్యాయశాఖలమంత్రి శ్రీ పి వి. నరసింహారావు అధ్యక్షతవహించారు. ఈ సందర్భములో ఆయన ప్రసంగిస్తూ తరచు యిబ్బందులను వెల్లడించే అలవాటుకు స్వస్తిచెప్పి అందరూ దేశరక్షణకు జరిగే కృషిలో పాల్గొనుటకు పోటాపోటీలు పడాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు యువకులు శరీరదార్ఢ్యం పెంపొందించుకొనుటకయి తగినంత తర్ఫీదు పొందాలని రాష్ట్రమంత్రి శ్రీ పి.వి. సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులనివరికంచుటకై కృషిచేస్తున్న విద్యార్థులను అభినందించారాయన, సంస్థవిద్యార్థులు సిబ్బంది సంయుక్తముగా రక్షణనిధికి రూ. 18 వందలు విరాళం యిచ్చారు. ఫతిమానగర్ కాలనీకి చెందిన కార్మికులు రూ.487లు రక్షణనిధికి సమర్పించారు. స్కూలులో కొత్తగా నిర్మించబడ్డ సైన్సుబ్లాక్‌ప్రవేశానికు రాష్ట్రమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు ప్రారంభోత్సవం చేశారు.

నేడే చూడండి:
భరణి వారి:
విప్ర నారాయణ
తా: బాగేశ్వరరావు, భానుమతి, రేలంగి.
దీపక్ మహల్
(హైదరాబాదు)
ఆటలు: 6-00, 9-30, గం:
—నవయుగ.

ప్రభుత్వోద్యోగంలో వున్న సైనిక రిజర్వుదళ సభ్యులు

న్యూఢిల్లీ, డిసెం 12

పౌర శాఖలో అధికారులుగా గాక యితర ఉద్యోగాలు నిర్వహిస్తూ, యిప్పుడు యుద్ధంలో చేరవలసిందని గాని, లేదా శిక్షణకు పోవలసిరావలసిందని గానీ పిలువువచ్చిన సైనిక రిజర్వుదళ సభ్యులకు జీత, భత్యాలూ తదితర ఉద్యోగ పరిస్థితులు- వీటి విషయములో రక్షణ కల్పిస్తూ కేంద్రప్రభుత్వము ఉత్తర్వులు జారీచేసింది.

సైనిక రిజర్వుదళసభ్యుడు శిక్షణ పొందే నిమిత్తము సెలవు కారణము ఉపయోగించుకుంటే సైనిక జీతానికి తోడు ఆ కాలానికి అగనికి రావలసిన జీత, భత్యాలుకూడా యిస్తారు.

సైనిక దళములో చేరినప్పుడు ఆ రిజర్వు సైనిక దళ సభ్యులకు వారి పౌరశాఖోద్యోగపు జీతంకాని, లేదా సైనిక శాఖోద్యోగపు జీతంకాని-వీటిలో ఏది వారికి అనుకూలముగావుంటే దానిని కోరుకొనవచ్చును. సైనిక శాఖోద్యోగపు జీతంకన్న పౌరశాఖోద్యోగపు జీతభత్యాలే హెచ్చుగాతున్నపక్షంలో వారికి ఆ హెచ్చు జీతభత్యాలనే చెల్లిస్తారు.

సైనిక దళములో పనిచేస్తున్నంతకాలం సెలవు, ఇంక్రిమెంట్లు, పింఛను యీ పౌకర్యాలవిషయంలో రిజర్వుదళ సభ్యులు పౌరశాఖోద్యోగములో వున్నట్లే పరిగణిస్తారు.

సైనిక దళములో చేరవలసిందని పిలువువచ్చినపుడు రిజర్వుదళసభ్యులకు ప్రయాణభత్యంకాని, జీతం అడ్వాన్సుగాని యివ్వరు. ఏమంటే ప్రయాణానికి వారికి రైల్వేవారంటూ, రేషనూ మొదలయిన వాటి అదులు డబ్బా యిస్తారు.

శాశ్వాతికప్రభుత్వోద్యోగులంకూ, వర్క్‌ఛార్జిడ్ సంస్థలలో పనిచేసేవారికి సైనికదళంలో చేరినప్పుడు పాంశికముగా వారి ఉద్యోగాలపై హక్కువుండదు. కాని సైనిక దళములోంచి విడుదలై వచ్చిన తర్వాత వారు ఏ ఉద్యోగాలలో అయితే పనిచేస్తూ వుండేవారో, అవుద్యోగాలలో వారిని తిరిగి తీసుకుంటారు. అయితే అట్టి పదవులు ఖాళీగా వుండాలి.

రిజర్వుదళసభ్యులు సైనికదళంలో చేరడంవల్ల ఏర్పడిన ఖాళీలను పూర్తి శాశ్వాతికప్రాతిపదికపై భర్తీ చేయాలి. రిజర్వు దళ సభ్యులు నిర్వహిస్తున్న శాశ్వాతిక ఉద్యోగాలను ఖాయము చేసినప్పటికీ, వాటిని శాశ్వత ప్రాతిపదికపై భర్తీ చేయరు.

4 వ సంయుక్త వారం!
ఫిలిమ్‌హౌజర్ సమర్పించు
'ఢిల్లీకా-దాద'
దర్శకత్వం: ఆర్. ఎస్. దాస సంగీతం: ఎస్. దత్తా
తా: షేక్ ముస్తార్, శేఖర్, పద్మిని, నిమి, ముక్రి.
ప్యాలెస్ హైదరాబాద్ — అజంతా సికింద్రాబాద్
ఆటలు: 9-30, 6-30, 9-30.
—కపూర్ చంద్ అండ్ బ్రదర్స్ విడుదల

నేటి రాత్రి — నేటి రాత్రి
ప్రసాద్ ఆర్టు పిక్చర్స్
భార్యాభర్తలు (తెలుగు)
తా: ఎ. నాగేశ్వరరావు, కృష్ణకుమారి, రేలంగి, పద్మనాభం, గిరిజ.
దిల్‌షాద్-హైదరాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.
—నవయుగ

8 వ సంయుక్త వారం!
విజయ ప్రొడక్షన్స్ వారి:
మదనకామరాజు కథ (తెలుగు)
తా: కాంతారావు, గాంధీ, సత్యనారాయణ, రాజశ్రీ, అనూరాధ.
అశోక్ హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్.
ఆటలు: 2-45, 6-30, 9-30. ఆటలు: 6-30, 9-30.
శివ వారం.
మరియు శ్రీరామ- వరంగల్. శ్రీ ప్రభాత్- నిజామాబాద్
పూర్ణా పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి — నేటి రాత్రి
అమరా పిక్చర్స్ సమర్పించు దేవర్ ఫిల్మ్స్
వీరపుత్రుడు (తెలుగు)
తా: వి. నరోత్తమదేవి, కన్నాంబ, ఎమ్.ఆర్. రాధ, ఎమ్.జి. రామచంద్రన్.
సాగర్- హైదరాబాద్ మినర్వా- సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30. ఆటలు: 6-00, 9-30.
లక్ష్మీ- వరంగల్ శశి మహల్- రాయచూర్
—వాణి విడుదల.

ఆకాశవాణి

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

డిసెంబర్ 14 శుక్రవారం

ఉ: 6-30 సుప్రభాత్, 6-35 కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని, 7-00 తెలుగు వార్తలు, 7-15 గాంధీ మార్గము, 7-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, రాగ్ బహార్, 7-45 విజిల్ రాక్ ఎల్లా ప్పాబాదక్ క్లారినెట్, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30నో శ్రీరామశర్మ: వయొలిన్, 9-00 ప్రసార సమాప్తి.

మ: 11-40 మాధ్యమిక పాఠశాలలకు. 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ). 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 శ్రీసంహార్ (హిందీ), 1-30 విజిల్ రాక్ యెల్లా ప్పాబాదక్: క్లారినెట్, 1-50 తెలుగు-వా, 2-00 హైద్రాబాదు వివరణ, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ వివరణ. 2-30 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ శ్రోతలకు, 7-00 తెలుగు-వా, 7-15 గాంధీపథ్ (ఉర్దూ), 7-30 ప్రకటింపబడును, 7-45 కర్నాటక సంగీత కచేరీ(మద్రాసుముండి కిలే), 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 తెలుగు-వా, 9-30 తపాలా బంట్రోతు వాటిక విధాయక్ భట్టాచార్య బెంగాలీ మాతృకకు తెలుగు: డి. మహీధర్, 9-45 అదర్శభాసక్ మొహమ్మద్ కుతి కుతుబ్ షా వాటిక (హిందీ) రచన: వి. రామమూర్తి "రేణు", 10-15 విజిల్ రాక్ యెల్లా ప్పాబాదక్: క్లారినెట్, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వరె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైద్రాబాద్ ఎ వరె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 11-40 హైద్రాబాద్ ఎ వరె, 12-10 మేక్‌పలూన్స్: క్లారినెట్, 12-30 హైద్రాబాద్ ఎ వరె, 1-00 ఎమ్. ఎ. సుందరం: వేణు, 1-30 హైదరాబాద్ ఎ వరె. 2-00 వాతావరణ సూచన, ఎమ్. ఎ. సుందరం వేణు, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వరె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగు-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాదు ఎ వరె, 9-00 అం-వా, 9-15 నిశాకిర: వాద్య చిత్రం సమర్పణ: నిలయవిద్వాంసులు, 9-30 హైద్రాబాద్ ఎ వరె, 9-45 వాసా కృష్ణమూర్తి: వీణ, వి. ఎస్. లక్ష్మీనారాయణన్: మృదంగం, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుశ్రీ దయం, 6-35 ప్రసార తరంగిణి, 6-45 భక్తి రంజని, 7-00 తెలుగు-వా, 7-15 గాంధీమార్గము, 7-30 చేట విశేషం, 7-35 తుంబూరి లలిత కుమారి వీణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హైదరాబాద్ వరె, 9-00 ప్రసార సమాప్తి.

మ: 11-30 రాష్ట్రగానము, 11-40 మాధ్యమిక పాఠశాలలకు రాష్ట్రపురోగమనము: పారిశ్రామిక రంగం ప్రసంగము ఎస్. వి. సత్యనారాయణ హిందీపాఠం ఈవారపు కథ: నింద్రిల్లా రచన: ఎ. ఆర్. సుబ్బారావు ఫిలిప్: 12-10 లలిత సంగీతము, 12-30 శాస్త్రీయ కార్యక్రమము వినోదాల వీరయ్య ఫిల్ము సంగీతం కబుర్లు, 1-00 టి. ఆర్. సుబ్రహ్మణ్యం, 1-30 వాద్యసంగీతం: టి. కె. జయరాము అయ్యర్, 1-50 తెలుగు-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం: గ్రామలక్ష్మీలకు భక్తి నిరయాళ సంగీత రూపకము రచన: యు. కృష్ణమూర్తి మహిళామండలి వార్తలు రంగుల రాట్నం పిల్లల కార్యక్రమము మా అమ్మమ్మ బొంత జాలసంఘ వార్తలు ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7-00 తెలుగు-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము అధ్యాత్మిక గేయము గాంధీ సుభాషితాలు చేయంగల చిన్నపాలు, 7-30 ప్రకటింపబడును, 7-45 సంగీత కచేరీ, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 చుండూరి లలితకుమారి వీణ, 9-30 నాటిక, 9-45 టి. ఆర్. సుబ్రహ్మణ్యం, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

'సాహిత్య రచనా ధోరణిలో మలుపు రావల్సిన తరుణమిది'

"భారత విజయం" నాటక ప్రదర్శనకు అధ్యక్షత వహిస్తూ మంత్రి శ్రీ పి. వి. ఉద్బోధ

(మా విలేఖరి)

హైదరాబాద్, డిసెం 12

సాహిత్యనిర్మాణ ధోరణుల్లో ఒక మలుపురావలసిన తరుణం పైదా దండయాత్ర పరిస్థితివల్ల ఏర్పడిందని గత రాత్రి రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు పేర్కొన్నారు.

పైదా దండయాత్రను నిరసిస్తూ దేశస్థులు కర్తవ్యాలను కాంక్షా పమ్మితంగా ఉద్బోధించే ప్రథమ దేశరక్షణోద్యమ నాటకం "భారత విజయం" గత రాత్రి రవీంద్ర భారతి థియేటర్‌లో మంత్రి శ్రీ పి వి. అధ్యక్షతన ప్రదర్శించబడింది. దేవాదాయ మంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి కూడా హాజరైనారు.

ఈ నాటక రచన ద్వారా యీనాడు రచయితలు మాతృదేశ రక్షణోన్ముఖులై రచించవలసిన రచనలకు శ్రీ మల్లాది వేంకటకృష్ణశర్మ నాంది పలికారని మంత్రి రచయిత కృషిని అభినందించారు. శృంగార ధోరణుల నుండి యీనాడు సాహిత్యం వీర రౌద్ర రసాత్మకంగా మలుపు తిరిగి విన్యసించాలని శ్రీ పి. వి. శ్రోరారు. దేశాన్ని పరాయి ముష్కర దేశము ఆక్రమించుకోవాలని దండయాత్ర ప్రారంభించి మన స్వాతంత్ర్యాన్ని హరింపజూస్తుంటే కవులు చైతన్యము పొంది వీరగేయాలాలపించకతప్పదు బుర్రకథలు, హరికథలు, నాటకాలు కూడా ఈదృష్టితో వాని రచయితలు దేశస్థుల్ని కర్తవ్యోన్ముఖుల్ని చేయడంలో తోడ్పడాలి అని మంత్రి పేర్కొని ప్రభుత్వం జరుపుతున్న ప్రకటించినప్పటికీ ఇంకా అటువంటి రచనలు అందడంలేదని కవులను ఇలవంత పెట్టి వ్రాయించడేము గాని పైదా దండయాత్రకన్న కవులను వీరోద్రిక్తులకి తేల్చగల మరో చైతన్యము ఇంకేమి కావాలని శ్రీ పి. వి. ప్రశ్నించారు.

"భారత విజయం" నాటకాన్ని హైద్రాబాదు విద్యార్థి నాటక సంఘం వారు ప్రదర్శించారు. దేశభక్తులైన కుటుంబ పెద్దగా నటించిన శ్రీ కురగంటి దేశం యుద్ధజ్వాలల్లో మండిపోతుంటే స్వసుఖంకోసం పెళ్లిచేసుకొని కులకడం దేశద్రోహం యుద్ధానికి సంసిద్ధమై సైనిక శిక్షణకు వెళ్ళిన కుమారుడుగా శ్రీమతి సరస్వతి కాగా నటించారు. ఈ నాటకం ద్వారా దేశరక్షణకు విరాళాలు ఇవ్వడంలో తన మన భేదాలను విడనాడి స్వర్ణాన్నే కాదు రక్తాన్నే కాదు ఇంటికొక్క యువకుని దానము చేయాలని ఉద్బోధించబడింది. మంచి సంభాషణలు నాటకాన్ని రక్తికట్టించాయి. అయితే పన్నివేళలు కాని, కథావిధానంగాని, కొన్నిశోట్లు కాకాచిత్యంగాని కొంత దెబ్బతిన్నాయని పించింది. పైదా దండయాత్ర నిరసన సుద్దేశించిన తొలిప్రచార నాటకము ఇదేకావడం ప్రశంసనీయం.

ఇకపై సభ అనుమతిలేనిది బిల్లు ప్రతిపాదనకూడదు

ప్రభుత్వానికి శాసనసభాపతి సూచన

హైద్రాబాద్, డిసెం 12

సభ అనుమతిలేనిది ఇకముందు బిల్లులను ప్రచురించుటకుగాని, లేక సభలో ప్రతిపాదించుటకుగాని వీలు లేదని శాసనసభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు ప్రభుత్వానికి చెప్పారు.

శాసనసభ నిబంధనల ప్రకారం అవసరమైన వ్యవధితో నోటీసు ఇవ్వకుండా మోటారు బండ్ల పన్నుబిల్లును శాసనసభలో ప్రవేశపెట్టినందుకు కమ్యూనిస్టు డెమోక్రాటిక్ ఫ్రంట్ ఉపనాయకుడు శ్రీ వి.విశ్వేశ్వరరావు ఆక్షేపణ తెలుపగా సభాపతి పైవిధముగా చెప్పారు.

సభా నిబంధనల ప్రకారం తనకు లభించిన ప్రత్యేకాధికారాలను పురస్కరించుకుని ప్రస్తుతానికి బిల్లుప్రతిపాదనను అనుమతిస్తున్నానని, కాని ఇకముందు ఇట్టి విధానానికి స్వస్తి చెప్పాలని సభాపతి సూచించారు.

హిందీ ప్రారంభిక పరీక్షలు

హైద్రాబాద్, డిసెంబర్ 12

రాబోవు ఫిబ్రవరిలో జరుగబోవు హిందీ ప్రారంభిక పరీక్షలు ప్రాథమిక మధ్యమ, రాష్ట్రభాష పరీక్షలకు దరఖాస్తులు ది. 16-12-1962 లోగా పంపవలెను. లేటుఫీజు ప్రాథమిక, మధ్యమ పరీక్షలకు దరఖాస్తు 15 నాలుగణాలు చొప్పునను, రాష్ట్రభాష దరఖాస్తుకు ఎనిమిదణాలు చొప్పునను విలంబ రుసుము తేది. 22-12-1962 వరకు పంపవచ్చును.

రాజ్యసభలో మిగ్ విమానాల సప్లయి గురించి పలు ప్రశ్నలు

రష్యా ఏమైనా వరతులు పెట్టిందా అన్న ప్రశ్నకు మౌనం

న్యూఢిల్లీ, డిసెం 12

రష్యా నుండి ఇండియాకు సప్లయి చేయబడే మిగ్ విమానాలు యుద్ధరంగంలో ఉపయోగింపబడరాదని ఏమైనా వరతు విధించబడిందీలేనిది తెలుసుకోవాలని నేడు రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు కావించిన ప్రయత్నం విఫలమైంది.

రష్యా ఎన్ని మిగ్ విమానాలు సప్లయిచేసేదీ వాటిని ఎలా వుపయోగించేదీ ప్రజా భద్రత దృష్ట్యా తెలుపరాదని రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య చెప్పారు. ఈనెల కావలసివున్న మిగ్ విమానాల కాక కొద్దిగా ఆలస్యం కావచ్చునని కూడా ఆయన సూచించారు. రష్యా కాకుండా పంపే మిగ్ విమానాల్ని చైనాతో యుద్ధంలో వాడరాదని వరతులు పెట్టినట్లు కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలపై శ్రీ అటల్ బిహారీ వాజపేయి (జనసంఘం) ప్రశ్నించగా రష్యా పంపే మిగ్ విమానాల సంఖ్య చాలా స్వల్పము కాబట్టి యుద్ధం వ్యవహారానికి వాటి వినియోగం విషయం అంత ప్రధానం కాదనీ ఇండియాలో మిగ్ విమానాల ఉత్పత్తి విషయము ప్రధానాంశమనీ శ్రీ రఘురామయ్య జవాబిచ్చారు.

దానిపై శ్రీ వాజపేయి రక్షణ ఉత్పత్తి మంత్రి సూటిగా జవాబివ్వడం లేదని జీరో అవర్ లో పార్లమెంటులో ప్రధాని శ్రీ నెహ్రూ ఒక ప్రకటన చేస్తూ మనకు అభిలషించే ఏ విమానాన్ని యిచ్చా ఎలా వాడుకోవాలన్న స్వేచ్ఛ మనకుంటుందని ప్రకటించి ఉన్నారనీ యిప్పుడు మిగ్ విమానాల విషయంలో యీ విధానం మారిందా లేక రష్యా వరతులు పెట్టిందా అని అని అడుగుతున్నాననిఅన్నారు. దానికి శ్రీ రఘురామయ్య జవాబిస్తూ ప్రకటించిన దానికి గౌరవ సభ్యుడు చదివి వినిపించిన దానికి మించినదేమీ తెలియదు అన్నారు.

పి.ఎస్.పి. నాయకుడు శ్రీ గంగాశరణసింహ కూడా అదేప్రశ్న వేయగా శ్రీ రఘురామయ్య ప్రభాని చెప్పిన దానికి మించి తనకేమీ తెలియదు అన్నారు.

శ్రీ ముల్కా గోవిందరెడ్డి మిగ్ 21 విమానాల్ని పరిశీలించిన చెస్ట్ పైలట్ అదిలాబాద్ మధ్యంలో రెండు నిమిషాలకన్న ఎక్కువ ఉండలేదనీ తన నివేదికలో చెప్పిన విషయము ప్రస్తావించగా శ్రీ రఘురామయ్య ఇటువంటి సాంకేతిక విషయాలపై తాను జవాబివ్వాలని ఒత్తిడిచేయరాదన్నారు. అయితే ఆ ఫలానా మిగ్ విమానం పాత నమూనానా కొత్త నమూనానా లేక పైనాకు ఉన్నటువంటి మిగ్ విమానాల వంటదేనా అని ఫరీద్ అన్సారీ (పి. ఎస్. పి.) ప్రశ్నించగా అధ్యక్షుడు అంతటితో ఆ ప్రశ్నలను ఆపివేశారు.

ఇండియాలో తాజా మిగ్ విమానం ఎప్పుడు తయారవుతుందని శ్రీ బి.డి. జోర్ గాడే ప్రశ్నించగా శ్రీ రఘురామయ్య కొంతకాలం పడుతుందన్నారు. ఇంకా ఫ్యాక్టరీలే స్థాపించలేదు, కొంతకాలం వేచిఉండాలి అని అధ్యక్షులు తెలిపేరు.

మిగ్ విమానాన్ని బెంగుళూరులోని హిందూస్థాన్ విమాన నిర్మాణ కర్మాగారంలోనే తయారు చేయించవచ్చునా అని శ్రీ గోవిందరెడ్డి ప్రశ్నించగా అనేక కారణాలవల్ల వాటిని వివిధ ప్రదేశాల్లో నిర్మించేయాలనుకుంటున్నట్లు శ్రీ రఘురామయ్య చెప్పారు.

మద్యనిషేధ విధానంపై చర్చలు

త్వరలో నాల్గు దక్షిణ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం

హైదరాబాదు, డిసెం 12

మద్యనిషేధ విధానాన్ని గూర్చి చర్చించేందుకై మద్రాస్, మైసూరు, కేరళ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు త్వరలో సమావేశం కానున్నారు.

దేశంలో యేర్పడిన అత్యయిక పరిస్థితి దృష్ట్యా కాకాతీయగా ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధాన్ని యెత్తివేయాలని అభ్యర్థిస్తూ 119 గురు కాంగ్రెసు ఎం. యల్. ఏ. ల సంతకాలతో ఒక నివేదికను యీ మధ్య ముఖ్యమంత్రి శ్రీ యస్. నంజప్పకు అందజేసినపుడు ఆయన తనవిషయాన్ని తెలియజేశారని శ్రీ వి. రామస్వామిరెడ్డి నేడు పాత్రికేయులకు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ యం. యల్. ఏ. ల అభిప్రాయాలను ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రస్తావనకు తెస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారని గూడ శ్రీ రామస్వామిరెడ్డి తెలిపారు.

రక్షణ నిధికి రేడియో మహిళా మండలుల విరాళం

మేయర్‌కు 224 గ్రామాల బంగారం, రు. 1451ల సమర్పణ

హైదరాబాద్, డిసెం 12

హైదరాబాద్-సికింద్రాబాదు నగరాలలోని 25 రేడియో మహిళా మండలుల సభ్యురాండ్రు యీ నెల 9 వ తేదీన ఆంధ్ర యువతి మండలి హాలులో సమావేశమై జాతీయ రక్షణ నిధికిగాను 224 గ్రాముల బంగారం, రు. 1451 ల నగదు సమర్పించారు. మేయర్ రాణి కుముదినీదేవి సమావేశానికి అధ్యక్షత వహించి రక్షణనిధి విరాళాలు స్వీకరించారు.

శ్రీమతి దుళ్ళ శారదాదేవి ప్రార్థనతో సభ ప్రారంభమైంది. హైదరాబాదు ఆలిండియా రేడియో ఏర్పాటు కావించిన రేడియో మహిళా మండలులవారు రేడియో కార్యక్రమాల్లో పాల్గొనడమే కాక జాతీయ రక్షణ నిధికి కూడా యథాశక్తి తోడ్పడుతుండడం ముదావహమని ఆమె పేర్కొన్నారు.

రేడియో మహిళా మండలుల కార్యదర్శిని శ్రీమతి కె. సుగుణమణిని చేదిక సమర్పించారు జాతీయ అవాంతర పరిస్థితిలో మహిళల నిర్వహించవలసిన పాత్రను గురించి శ్రీమతులు ఇల్లిందల సరస్వతీదేవి, అవుల జయప్రభాదేవి, యల్లా ప్రగడ సీతాకుమారి ప్రసంగించారు.

మేయర్ శ్రీమతి కుముదినీదేవి రేడియో మహిళా మండలుల కృషిని అభినందించి ఉన్ని వస్త్రాలివ్వడం ద్వారా రక్తదానం చేయడంద్వారా శక్తికొద్దీ అన్ని విధాలా మహిళలు సైనికులకు సాయపడాలని ఉద్బోధించారు.

హైదరాబాద్ రేడియో స్టేషన్ డైరెక్టర్ శ్రీ వి. కృష్ణమూర్తి రేడియో మహిళా మండలుల ఉత్సాహాన్ని ప్రశంసించి శ్రోతలపై రేడియో కార్యక్రమాల ప్రభావాన్ని గురించి వివరించారు. హైదరాబాద్ రేడియో మహిళా కార్యక్రమాల అసిస్టెంటు ప్రొడ్యూసర్ శ్రీమతి వ్యాపకి శామేశ్వరి మహిళా మండలులు యీ కార్యక్రమం నిర్వహించేసి జాతి సేవా కృషికి తమ కర్తవ్య పథం అనుసరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

మేయర్ శ్రీమతి కుముదినీదేవి యిదే సందర్భంగా రాష్ట్రవ్యవసాయశాఖవారు నగరంలో ప్రోత్సహిస్తున్న కూరగాయ తోటల పథకానికి ప్రారంభోత్సవం జరిపారు కూడా. కృషి శాఖ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీ గుమ్మబూరి సత్యనారాయణ కూరగాయ తోటల ప్రాముఖ్యాన్ని విపులపరిచారు.

చివరకు శ్రీమతి సుగుణమణి కృతజ్ఞతతో సమావేశం ముగిసింది.

దుక్కియినుము, స్పాంజి యినుము ఉత్పత్తికి అనుమతి

రెండు ప్రయివేటు కంపెనీలకు

లభిస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, డిసెం 12

పారిశ్రామిక అవసరాలకు దుక్కటి ఇనుము ఉత్పత్తికి కళింగ ఇండస్ట్రీస్ లిమిటెడుకు లైసెన్సు, మరో అవసరాలకు స్పాంజి యినుము ఉత్పత్తికి ఆంధ్ర సిమెంట్ కంపెనీ లిమిటెడుకు అనుమతి లేఖను జారీచేయబడుతున్నట్లు తెలియవచ్చిందని నేడు శాసనసభలో శ్రీ మొహమ్మద్ ఇస్మాయిల్ అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి జవాబిచ్చారు.

కళింగ ఇండస్ట్రీస్ కొత్తగూడెంలోను, ఆంధ్ర సిమెంటు కంపెనీ నెల్లూరు కడప, కర్నూలు కృష్ణా, గుంటూరు అదిలాబాదు జిల్లాలలో యేర్పడైనా ఒక చోట ఫ్యాక్టరీలను నెలకొల్పనున్నట్లు తెలియజేశాయని ముఖ్యమంత్రి అన్నారు. ఈ రెండు కంపెనీలు ప్రయివేటు రంగానికి చెందినవే.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ (ప్రభుత్వ యాజమాన్యం) కొత్తగూడెంలో దుక్కయినుము, కోల్ టైర్ ఫ్యాక్టరీ యేర్పాటుచేయుటకు లైసెన్సుకొరకు యీమధ్యే దరఖాస్తు పెట్టిందని గూడా ముఖ్యమంత్రి చెప్పారు.

సిమెంటు బ్లాక్ మార్కెటీర్లు 6 గురి అరెస్టు

న్యూఢిల్లీ, డిసెం 12

సిమెంటు బ్లాక్ మార్కెట్ వ్యాపారం జరిపిన నేరానికి రక్షణ నిబంధనల క్రింద ముగ్గురిని నిన్న పోలీసులు అరెస్టు చేశారు. గత రెండు దినాలుగా సిమెంటు దొంగ వ్యాపారము చేసినందుకు మొత్తం 6 గురిని అరెస్టు చేశారు.

జీవిత బీమాకై ప్రతిపాదించినప్పుడు... మీకు తక్షణ సేవచేయుటకై మాకు సహాయ పడండి
మీ జీవితాన్ని బీమా చేయుటకు నిశ్చయించడంతో ఉత్తమ మార్గాన్నే అనుసరించారన్నమాట— ఇదే మీ భావి అవసరాలకు, కుటుంబ భద్రతకు పనికొచ్చుతుంది.
అయితే యింకా ఆలస్యమెందుకు ?
మీ దరఖాస్తుతో కూడా మొదటి ప్రీమియం పూర్తిగా చెల్లించండి
ఇందువల్ల జరిగేది
త్వరగా మీ దరఖాస్తు పరిపూర్తి అగుట
త్వరగా మీ కుటుంబానికి భద్రత చేకూరుట
అంతేగాక
పూర్తి ప్రీమియములతో వచ్చిన ప్రతిపాదనలన్నియు అంగీకరించబడిన తర్వాత, త్వరగా పట్టాలు జారీ చేయుట సాధ్యమగును.
లైఫ్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

తెలుగు, ఇంగ్లీషు, ఇతర భారతీయ భాషలలో వెలువడే
సచిత్ర పక్ష పత్రిక
సోవియట్ భూమి ని
1962 డిసెంబర్ 1 నుండి 1963 జనవరి 31 లోగా
తగ్గింపు రేట్లతో చందాకట్టి తెప్పించుకోండి
తగ్గింపు రేట్లు

	ఏడాదికి	రెండేళ్ళకు	మూడేళ్ళకు
భారతీయ, పేపరీ భాషల పత్రికలకు	రు. 4-00	రు. 7-00	రు. 10-00
ఇంగ్లీషు పత్రికకు	రు. 5-00	రు. 9-00	రు. 18-00

క్యాలండర్ కానుక
ప్రతి చందా చారుడికి ఏడు పేజీల రంగు రంగుల క్యాలండర్ కానుక. క్యాలండర్ ప్రతి పుట మీద ఒక సోవియట్ రిపబ్లిక్ జాతీయ సుందర దృశ్యం.
మా స్థానిక ప్రతినిధివద్ద ఆ కానుక క్యాలండర్ చూడండి
చందా మా స్థానిక ప్రతినిధికి చెల్లించిగాని నేరుగా మాకు గాని పంపవచ్చు:
భారత దేశంలోని సోవియట్ రాయబార కార్యాలయ సమాచారశాఖ: 25 తాజాంజాంబారోడ్డు, న్యూఢిల్లీ-1.
లేక
"సోవియట్ భూమి" చందా స్వీకరణ కార్యాలయము
12 గులాం ముర్తూజా వీధి: ఎల్లిస్ రోడ్డు, మద్రాసు-2.

మెసర్స్ కళ్ళ సూర్యనారాయణ కమిషన్ ఏజంటు ఉస్మాన్‌గంజ్
ఫోన్ నెం 4412
హైదరాబాద్, డిసెం 12
(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోల గ్రాములు)		
పాలకుర్తి బియ్యం	45-00	56-00
గుజ్జలు	48-00	59-50
నెం. 19 నెంబర్లు	45-00	58-00
దొడ్డుబియ్యం	48-00	48-00
ఆసంగి	42-00	45-00
వానకాలాలు	46-00	50-00
అంగారుతీగెలు	62-00	64-00
గొట్టిబియ్యం	38-00	41-00
24 నెంబర్లు	62-00	65-00
ఎస్. టి. టి. బియ్యం	60-00	61-50
పాంజస్లు	60-00	67-00
కరంగల్ పాంజస్లు	68-00	78-00
సుసుమతిబియ్యం	59-00	65-00
పచ్చకొబ్బలు	84-00	86-50
తట్టికొబ్బలు	38-00	42-00
తెల్లకొబ్బలు	50-00	56-00
పసుపు	164-00	186-00
తుల్లిగడ్డ	95-00	105-00
తల్లిమిర్చీలు	80-00	100-00
ఆముదాలు	58-00	68-00
ధనియాలు	45-00	58-00
సుసుమలు	65-00	68-00
ఇలాతిపల్లు నం: 1

వెండి బంగారు ధరలు

సముద్రాలరాఘవులుగారి
చంద్రయ్య
ఫోన్ నెంబర్ - 4890
హైదరాబాద్, డిసెం 12

బంగారము	106 00
ఆర్నోట్ చిప్	106 25
వరను	78-00
వెండి [1.8లో]	196-00
చిల్లర 10 పైగాములు	2-06

28వ అఖిల భారత పారిశ్రామిక సహకార సంస్థల సమావేశాన్ని జనవరి 12 వ తేదీ సాయంత్రము కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రారంభిస్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

1963 ఆఫ్ సెట్ క్యాలండర్స్

* వివిధ సైజులు
* కొత్త డిజైనులు
* సరసమైన ధరలు

ఆఖరు క్షణంలో ఆశాభంగం కలుగకుండుటకు వెంటనే మీ ఆర్డర్లు బుక్ చేసుకోండి.

నారాయణ్ & కం
ఫోన్ నెం. 6370
పాతకలెక్టర్ ఖాన హుసేనాలం
హైదరాబాద్-2.
(A.A)

అవినీతి నిరోధక శాఖ చేసిన కృషి

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, డిసెం 12

పైస్కూలు, కాలేజీ విద్య నభ్యసించుటకు వీలుగా వారికి స్పెషల్ స్టయిపెండ్లు యిచ్చే స్కీం యేదీలేదని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ వి. వి. జి. రాజు నిన్న టి శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వి. వి. నర్సింగరావుకు తెలిపారు.

1952వ సంవత్సరపు హైదరాబాదు లిక్విడ్ గ్రాంట్ ఇన్ ఎయిడ్ రూల్స్‌కు చెందిన 17వ రూల్ క్రింద యిచ్చెడ్ స్కూళ్ళ ఉపాధ్యాయులు తమ ఇబ్బందులను తొలగించుకొనుటకై తమ ప్రాంతాలకు చెందిన ఆయా విద్యా శాఖాధికారులకు వాటిని అమలు చేసుకొనే అవకాశమున్నదని శ్రీ వి. వి. రాఘవాచారి అడిగిన ప్రశ్నకు జవాబుచెప్పారాయన. అఖిలహైదరాబాదు ఎయిడెడ్ ప్రైవేట్ స్కూళ్ల ఉపాధ్యాయుల గిల్డ్ కుచెందిన ప్రత్యేక కమిటీనుంచి తెలంగాణా ప్రాంతంలోని ఎయిడెడ్ స్కూళ్ళ టీచర్ల యిబ్బందులను పరిశీలించవలసిందన్న విజ్ఞప్తి యేదీ ప్రభుత్వానికి చేరలేదని విద్యామంత్రి మరో ప్రశ్నకు సమాధానం చెప్పారు.

చీరాల ఆస్పత్రి డాక్టర్ పై ఆరోపణ ప్రసక్తి

చీరాలలోని ప్రభుత్వ ఆస్పత్రిలోని ఒక డాక్టర్ చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చిన అవివాహితపై అత్యాచారం చేయ ప్రయత్నించాడన్న ఆరోపణ ఒకటి ప్రభుత్వానికి చేరిందని రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖలమంత్రి శ్రీ ఎస్. ఆర్. వై. శివరామప్రసాద్ ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు. ఈ సంఘటనను గురించి జరిగిన విచారణలో డాక్టర్‌పై చేయబడ్డ ఆరోపణ అబద్ధంగా తేలిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంలో వచ్చిన ఒక ఉపప్రశ్నకు ఆరోగ్యమంత్రి జవాబు చెబుతూ ప్రజలను రక్షించుటకు ప్రభుత్వంగృషిచేస్తుందన్నారు. అధికారులను హెచ్చరించిన ఆరోపణలకు గురిచేయకుండా చూడవలసిన బాధ్యత ప్రజలమీద వున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారాయన.

ప్రస్తుతం నిర్వహణలోవున్న ఇండస్ట్రియల్ యూనిట్లకు ముడిపదార్థాలను కేటాయించే విషయంలో వాటి స్థాయి గతంలో అక్కడ జరిగిన ముడివస్తు వినియోగం పరిశీలనలోకి తీసుకోబడుతుందని రాష్ట్ర లఘుపరిశ్రమాలమంత్రి డా ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య శ్రీ గురవారెడ్డికి తెలిపారు. కొత్తయూనిట్ల విషయంలో అవి యింకా వస్తుత్పత్తిని ప్రారంభించలేదని అయితే అవి అవసరమైనసాధన సంపత్తి సమకూర్చుకోడానికి యంత్రాలు మొదలైనవాటికి అర్థర్లు యివ్వడంగాని లేక సామగ్రిలో కొంతభాగాన్ని తెప్పించుకొనివుంటే అలాంటి యూనిట్లకు అవసరమయ్యే ముడివరుకులో 50 శాతం పరిశ్రమ స్థాయిని అట్టిపెట్టుటం జరుగుతుందని ఆయనచెప్పారు. అందుబాటులోవున్న ముడిపదార్థాలు పైవిధంగా అన్ని యూనిట్లు అవసరాలకు సరఫరా (పంపిణీ) చేయడానికి సరిపోదన్నారు. ముడిపదార్థముల వినియోగం యెలా జరుగుతున్నది గమనించుటకై ప్రతి ఆరు మాసాలకు యూనిట్లకు కేటాయించి ముడివస్తువులను తనిఖీ చేయటం జరుగుతుందన్నారు.

అవినీతి నిరోధకశాఖ కృషి వివరాలు

అవినీతి నిరోధకశాఖ 1959 లో 148 కేసులను 1960 లో 121 కేసులను 1961 లో 164 కేసులను పరిశీలించిందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి శ్రీ గురవారెడ్డికి తెలియచేశారు. వీటన్నిన కేసులలో జరిగిన పరిశీలన గురించి ప్రస్తావించి 1959, 1960-61లో వరుసగా 3,814 కేసులు పరిశీలించబడ్డాయని 1961 లో 267 కేసులకు సంబంధించిన ప్రాథమిక విచారణ అమలుకు తీసుకోబడిందని ఆయన వివరించారు.

అవినీతి నిరోధకశాఖ 1961 జనవరి 2న యేర్పాటు చేయబడినదని అనాటినుంచి యీశాఖ తృప్తికరంగా పనిచేస్తున్నదనిముఖ్యమంత్రి తెలిపారు.

అవినీతి నిరోధక కార్యక్రమాన్ని యిదివరకు పోలీసుశాఖలోని సి.ఐ.డి. స్పెషల్ బ్రాంచి నిర్వహిస్తుండేదన్నారు. తర్వాత యేర్పాటు చేయబడ్డ అవినీతి నిరోధకశాఖ నిర్విరామంగా అవినీతి వ్యవహారాలను గమనించటమేకాక వాటిని నిరోధించుటకు అవసరమైన కఠిన చర్యలను తీసుకోవానికికూడ వెనుకాడదన్న అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి వ్యక్తంచేశారు.

డా॥ సన్ యత్ సెన్ హెచ్చరికనుమన్నించని చైనా

న్యూఢిల్లీ, డిసెం 12

వరిగా వెలరోజుల క్రితం నవంబరు 12 న చైనా డాక్టర్ సన్ యట్ సెన్ 96వ వార్షికోత్సవాన్ని జరిపిందని ఒక వార్త అమధ్య వచ్చింది.

డాక్టర్ సన్ ఆదర్శాలు, పెకింగ్ ఈనాటి నడవడిని దృష్టియందుంచుకొని గమనిస్తే యిది పూర్తిగా కపటం, బూటకంగా తోచకమానదు.

పునరుద్ధరించబడిన చైనా చిత్ర, ప్రపంచ చరిత్రలో గొప్పవారిలో ఒకరు అయిన డాక్టర్ సన్ యట్ సెన్, చైనా విధానంలోని సామ్రాజ్యవాద లక్షణాలను పూర్తిగా నిరసించారు. కొత్త చైనా ఆబాలవృద్ధ, అధర్మ, దుష్ట విధానాలను అనుసరించరాదని ఆయన ఆశించారు.

డాక్టర్ సన్ యట్ సెన్ యిలా చెప్పారు:

"ప్రపంచాన్నంతా జయించాలని చైనా కొన్ని వేల సంవత్సరాల నుండి ప్రయత్నిస్తున్నది....."

"భూ ప్రపంచానికంతటికి ఏకైక పరిభువు కావాలని, ఇతర దేశాలన్నిటికి తాను పైగా వుండాలని చైనా ఒకప్పుడు ఆశించింది."

దీన్ని కొందరు జగన్మిత్రత్వ భావమని పిలిచినప్పటికి ఆయన సామ్రాజ్యవాదతత్వంగానే పరిగణించారు.

ఈ సామ్రాజ్యవాద తత్వమే చైనా పతనానికి కారణమని డాక్టర్ సన్ యట్ సెన్ అన్నారు

"వేలాది సంవత్సరాలుగా చైనా సామ్రాజ్యవాద తత్వంగల రాజ్యంగా వుండటమే చైనా క్షీణతకు కారణమైంద"ని కూడా ఆయన చెప్పారు.

1924 లో డాక్టర్ సన్ యట్ సెన్ యిలా వ్రాశారు:

"కొత్తచైనా సుదీర్ఘమైన తనస్వంత భూభాగం పరిమితులలోనే వుండి, సామ్రాజ్యవాద పంథాలను అనుసరించరాదని ప్రథమ చైనా రిపబ్లిక్ స్థాపకులు ఆశాంక్షిస్తున్నారు. చైనా పాత దుర్గుణాలను పరిత్యజించాలని, సామ్రాజ్య విస్తరణకాంక్ష వదులుకోవాలని ఆయన ఆశించారు.

ఈ రోజున అగ్రరాజ్యాలు అనుసరిస్తున్న పంథా ఇతర రాజ్యాల విధానానికి దారితీస్తుంది. చైనా శక్తివుంతమైన బలంగలది అయిన అగ్రరాజ్యాల సామ్రాజ్యవాదవిధానాన్ని అనుసరించి ఇతరదేశాలనుఅణచివేయాలనిరీతి పట్టయితే అది ప్రపంచానికి అనుకూలమయింది, శాశ్వతరమయింది కాకపోవటం ఆటుంచి నిరుపయోగమైంది అనుకూలమయిందిఅయి తీరుతుంది" అని డాక్టర్ సన్ యట్ సెను వివరించారు.

చైనా ప్రస్తుత పాలకులు ఆ దేశ నిర్మాత మాటలను లెక్కపెట్టలేదు. ఒకతరం గూడా దాటకముందే డా॥ సన్ యట్ సెన్ కనబర్చిన భయం నిజమయింది.

ఇబ్రాహింపట్టణం మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెసు ఘనవిజయం

ఇబ్రాహింపట్టణం, డిసెం 12

ఈనెల 10వ తేదీన ఇబ్రాహింపట్టణం తాలూకా మున్సిపల్ ఎన్నికలు ఇక్కడ జరిగినవి. మొత్తం పదిస్థానాలలో ఐదుస్థానాలకు మాత్రమే పోటీ యుండినది. 5 స్థానాలలోను కమ్యూనిస్టుపార్టీ మద్దతుతో పోటీచేసిన వారు చిత్తుగా ఓడింపబడ్డారు. తాలూకా కాంగ్రెసు సంఘం అధ్యక్షులు శ్రీ వి. రామిరెడ్డి, మాజీ మునిసిపల్ చైర్మన్ వి. రాంరావు అత్యధిక మెజారిటీతో గెలుపొందారు.

పోటీలో గెలుపొందినఅభ్యర్థులపేర్లు: శ్రీయుతులు వి. రామిరెడ్డి (తాలూకా కాంగ్రెసు సంఘం అధ్యక్షులు లో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటి అధ్యక్షులు), వి. రాంరావు, సంగడ బసప్ప, రామదేవు, భద్రప్ప.

మొత్తం పదిస్థానాలు కాంగ్రెసు పార్టీకేదక్కాయి.

రక్షణ నిధి విరాళాలపై స్టాంపు డ్యూటీ మినహాయింపు

హైదరాబాద్, డిసెం 12

జాతీయ రక్షణ నిధికి ఇచ్చిన విరాళానికు స్టాంపు అంటించిన రసీదులు కావాలని దాతలు కోరుతున్నట్లు తెలిసింది. ఈ సందర్భంలో 1899 వ సం॥ భారత స్టాంపు చట్టంలోని 19 (వి) యొక్క మొదటి షెడ్యూలును దృష్టికి తేవడం జరుగుతున్నది. యీ చట్టాన్ని అనుసరించి ప్రతిఫలం ఆశించని, మొత్తాల చెల్లింపులకుజారీచేసే రసీదులకు స్టాంపుడ్యూటీ నుండి మినహాయింపడం జరిగింది. జాతీయ రక్షణనిధికి ఇచ్చే విరాళాలు ప్రతిఫలాన్ని ఆశించేవి కానందున స్టాంపులంటించిన రసీదులు జారీచేయాలనే ప్రశ్నతలెత్తదు.

పారిశ్రామిక వివాదాలు

హైదరాబాదు, డిసెం 12

సనత్‌నగర్‌లోని స్పీడ్‌వెల్ ఎలక్ట్రికల్ (ప్రైవేటు) లిమిటెడ్, యజమానులు పరిశ్రమలమధ్య 1961-61వం॥ మూడు నెలల లోనను విషయములో ఏర్పడిన వివాదాన్ని, పరిష్కారార్థమై హైదరాబాదులోని పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు నివేదించడం జరిగింది.

గుంటూరులోని కృష్ణా సిమెంటు వర్క్సు మేనేజిమెంటుకు, పనివాడు శ్రీ వి. విల్సన్ డేవిడ్ టి. నెం. 602ల మధ్య పనినుండి తొలగించివేసిన కారణంగా ఏర్పడిన వివాదాన్ని పరిష్కారార్థమై గుంటూరులోని కార్మిక న్యాయస్థానానికి నివేదించారు. కృష్ణా సిమెంటువర్క్సు నిల్చింది, పనివారల సంఘం శ్రీ వి. విల్సన్‌తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నది.

గారివిడిలోని ఫెర్రో అలాయ్స్ కార్పొరేషన్ మేనేజిమెంటుకు, పనివాడు శ్రీ జి. రామస్వామిలమధ్య, పనినుండి తొలగించివేసిన కారణంగా ఏర్పడిన వివాదాన్ని పరిష్కారార్థమై గుంటూరులోని కార్మిక న్యాయస్థానానికి నివేదించడంజరిగింది ఫారెస్ట్ ఆర్. బి. శ్రీరాము పనివారల సంఘం శ్రీ జి. రామస్వామి తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నది.

జాతీయ వాలిబాల్ ఛాంపియన్‌షిప్‌పోటీలు

డిసెంబర్ 26న అలహాబాదులో నిర్వహణ

పాటియాలా, డిసెం 12

ఈనెల 26వ తేదీ నుండి అలహాబాదులో జాతీయ వాలిబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహింప బడతాయి. రాష్ట్రస్థాయిజట్టులు సాధారణ కాగితాలపై ఎంట్రీలను సంపవచ్చని, ఎంట్రీఫారాలు అవసరమేమీ లేదని భారతదేశ వాలిబాల్ సమాఖ్య కార్యదర్శి శ్రీ అమర్ సింగ్ పాలియా ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. డ్రా డిసెంబర్ 24వ జరుగుతుంది.

హెచ్. యస్.సి. (బహుళార్థసాధక) పరీక్షలు

హైదరాబాదు, డిసెం 12

1962 అక్టోబరులో నిర్వహించబడిన హాయ్యర్ సెకండరీ - (బహుళార్థసాధక) - పాఠశాల సర్టిఫికెటు పరీక్ష (తెలంగాణ)లో పాల్గొని ఉత్తీర్ణులైన అభ్యర్థులు 1963 మార్చిలో జరిగే వార్షిక పరీక్షలలో పాల్గొనేవారికి మాత్రమే దరఖాస్తులు పంపేగడువును దిగువ తేదీలకు పొడిగించడంజరిగింది. 1962 అక్టోబరులో జరిగిన హాయ్యర్ సెకండరీ (బహుళార్థసాధక) పాఠశాల సర్టిఫికెటు పరీక్ష (తెలంగాణ)లో పాల్గొని ఉత్తీర్ణులయి ఉత్తమశ్రేణి పొందడానికి తిరిగి పరీక్షయివ్వదలచిన అభ్యర్థులు ఆధారంగా చేయవచ్చు.

లేటుఫీజు లేకుండా 5 జనవరి 1963 లేటు ఫీజుతో 10 జనవరి 1963.

రాకపోకలు

కేంద్ర సమాజాభివృద్ధి, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖల ఉప మంత్రి శ్రీ వి. యస్. మూర్తి, 1962 డిసెంబరు 15వ తేదీన ఢిల్లీనుండి విమానములో హైదరాబాదుకు వచ్చి, డిసెంబరు 17 వ తేదీన విమానంలో జయలు దేరి ఢిల్లీ వెళ్తారు. హైదరాబాదులో ఆయన లేక్ వ్యూ అతిథి గృహములో బస చేస్తారు.

భారత పర్యాటక పౌర విమానశాఖ ఉప మంత్రి శ్రీ అహ్మద్ మొహియుద్దీన్, 1962 డిసెంబరు 15వ తేదీన ఢిల్లీనుండి విమానంలో హైదరాబాదుకు వచ్చి, డిసెంబరు 18 వ తేదీన విమానములో జయలుదేరి ఢిల్లీ వెళ్తారు. హైదరాబాదులో ఆయన లేక్ వ్యూ అతిథి గృహంలో బస చేస్తారు.

ఎకైస్ నిషేధ శాఖలమంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు, 1962 డిసెంబరు 19 వ తేదీన రా॥ 8-30 గంటలకు హైదరాబాదు నుండి జయలు దేరి మాజీవిడుకు వెళుతారు. అక్కడి నుండి విజయవాడ, గుడివాడ, మచిలీపట్నం, గన్నవరం, మూలపాడు, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేటలలో పర్యటించి, డిసెంబరు 30 వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

ఆర్థిక, సహకార శాఖల మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, డిసెంబరు 19వ తేదీన సా॥ 6-45 గంటలకు హైదరాబాదు నుండి జయలుదేరి విజయవాడకు వెళుతారు. అక్కడి నుంచి ఏలూరు, పాలకొల్లు, రాజమండ్రి, అమలాపురం, రాజోలు, కొత్తపేటలలో పర్యటించి డిసెంబరు 22వ తేదీన విజయవాడకు వస్తారు.

చైనా దురాక్రమణపై నిరసన తీర్మానం

సమర్థిస్తూ కౌన్సిల్‌లో శ్రీ మక్దుం ప్రసంగం; దేశరక్షణకు సభ్యుల సూచనలు

హైదరాబాద్, డిసెం 12

చైనా దురాక్రమణను ఖండిస్తూ రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి నిన్న శాసన మండలిలో ప్రతిపాదించిన తీర్మానాన్ని మండలి ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దుం మొహియొద్దీన్ బలపరుస్తూ దీర్ఘోపన్యాసంచేశారు. శ్రీ మక్దుం తమ ప్రసంగంలో దేశములో యేర్పడిన పరిస్థితులను ప్రస్తావించి భారతదేశంపై చైనా దురాక్రమణ చర్యలే వీటికి ప్రధాన కారణమని ఈ దురాక్రమణ భారతీయునిగా, కమ్యూనిస్టుగా రెండువిధాల ఖండిస్తున్నామన్నారు. దేశరక్షణ విషయములో తగ్గిత్వం తీసుకుంటున్న చర్యలకు దోహదం చేయాలని ప్రతివ్యక్తికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. చైనా చేస్తున్న ప్రతిపాదనలకు ఆత్మగౌరవం గల యే భారతీయుడూ అంగీకరించడన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. శాంతిని పేర్కొంటే భారతదేశము పట్ల చైనా అనుసరిస్తున్న వైఖరి తమించరాదని శ్రీ మక్దుం చెప్పారు. చైనా భారతదేశాలమధ్య సాగుతున్న పోరాటము కమ్యూనిజానికివ్యతిరేకయుద్ధం కాదని అయితే దీనిని చైనాసామ్రాజ్య విస్తరణ కార్యక్రమముగా అభివర్ణించవచ్చునని అన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ చైనా ప్రభావానికి గురికాలేదని చైనా దురాక్రమణ చర్యలను ఖండించిందని శ్రీ మక్దుం తెలిపారు. చైనీయులు భారతకమ్యూనిస్టులమీద పలవేసి తమ వైపు తిప్పుకోవాలని చూస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడయిన ప్రతివ్యక్తి చైనా దురాక్రమణను ఖండించడం జరిగిందన్నారాయన.

రాష్ట్రంలోని కమ్యూనిస్టులు దేశరక్షణకు జరుగుతున్నకృషిలోపాల్గొని తమకర్తవ్యాన్ని నిర్వహించ వలంబించగా అది కొనసాగకుండా కమ్యూనిస్టుల అరెస్టులు అవరోధం కల్పించాయని శ్రీ మక్దుం చెప్పారు. దేశశక్తిని ప్రకటించుకోవడానికి, యుద్ధకృషిలో ప్రజలతోకలిసి పనిచేయడానికి ఒక అవకాశంయిచ్చి వారి నిజాయితీని దేశభక్తిని పరీక్షించవలసిందని ప్రభుత్వానికి అయన విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్యవ్యవస్థగారూపొందిన కమ్యూనిస్టు పార్టీని శంకించడం తగదన్న అభిప్రాయాన్నివ్యక్తంచేస్తూ కమ్యూనిస్టులలో ఒక సమస్యపై వ్యక్తిగతముగా భిన్నాభిప్రాయాలున్నా పార్టీ చేసిన నిర్ణయానికి కట్టుబడి ఉండటమేనేది ఉన్నదన్నారు. పార్టీచేసిన నిర్ణయానికి బద్ధులుకాని సభ్యుడు పార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వటం జరుగుతుందని శ్రీ మక్దుం వివరించారు.

నిర్బంధంలో ఉంచబడిన కమ్యూనిస్టులను విడుదలచేసి దేశరక్షణ కృషిలో ప్రజలతోకలిసి పనిచేసే స్వాతంత్ర్యముయిచ్చి తద్వారా దేశభక్తిని, నిజాయితీని వారు నిరూపించుకొనే అవకాశం కల్పించవలసిందని శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దుం ప్రభుత్వాన్ని కోరారు. చైనా దురాక్రమణకు నిరసన తీర్మానాన్ని కాంగ్రెసుపక్షానికి చెందిన శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య బలపరుస్తూ రాష్ట్రములో శరీర దార్ఢ్యం కలిగిన వారికి రైఫిల్ ట్రయినింగ్, ప్రథమ చికిత్సలో శిక్షణ పొందేలా చర్యలు కల్పించాలని సూచించారు. శ్రీ వి.వి.సుబ్బాశాస్త్రి తీర్మానాన్ని సమర్థిస్తూ దేశంలో తలెత్తిన అంతర పరిస్థితుల దృష్ట్యా ప్రజలపై శాశ్వత పన్నులు విధించరాదన్నారు. ఎమర్జన్సీపన్నును విధించడమంచిదన్న అభిప్రాయాన్ని వెల్లడించారు. శ్రీ వి. నరసింగరావువ్యవసాయోత్పత్తిని పెంపుచేయుటకుఅవసరమయ్యే సౌకర్యాలను కల్పించాలన్నారు.

శ్రీ యం.వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ నేడు దేశంలో యేర్పడిన పరిస్థితుల దృష్ట్యా ప్రజలలో కలిగివచ్చిన జాగ్రత్తను, ఉత్సాహాన్ని ప్రస్తావించి పత్రికా శాలేజీలోను ఎన్.సి.సి. దళాల సంఖ్య పెంచేందుకు కృషి జరగాలని అన్నారు. శ్రీ శంకర రావు రక్షణ నిధి సేకరణకై అధికారులను నియోగించరాదన్న ప్రతిపాదనను సమర్థిస్తూ ఒకవేళ అధికారులను నియోగిస్తే గ్రామాలలోని చిన్న స్థాయి కి చెందిన అధికారులు ఈ విషయములో గ్రామీణులను భయపెట్టే అవకాశమున్నదన్నారు.

రాష్ట్రంలోని వైద్య వృత్తివారులు అంతా ఎమర్జెన్సీ సర్వీసులో చేరడానికి తమ సంసిద్ధతను తెలిపారని డా॥ కనకరాజు (స్టేట్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు) చెప్పారు. హైస్కూలు, కాలేజీలలోని ఎన్.సి.సి., ఎ.సి.సి. దళాల సభ్యులను పెంపు చేయాలని శ్రీ వి. శ్రీరామమూర్తి సూచిస్తూ వీటిలోని సభ్యులయిన విద్యార్థులకు సైనిక శిక్షణ యివ్వాలన్నారు.

మెదక్ జిల్లాలో రక్షణ నిధికి దాదాపు 76 వేలు వసూలు

మెదక్, డిసెం 12

మెదక్ జిల్లాలో జాతీయ రక్షణ నిధికి రూ. 78,942 81 నగదు, 57 గ్రాముల బంగారము వసూలయ్యాయని జిల్లాకలెక్టర్ శ్రీ సి. యస్. శాస్త్రి యిచట వెల్లడించారు.

జిల్లానుండి 15 లక్షల నిధి సేకరించాలని తలపెట్టబడింది, తలపెట్టబడిన మేరకు నిధిని సేకరించుటకు ప్రయత్నాలు జరుగుచున్నవని కలెక్టర్ చెప్పారు. నిధి సేకరణకయి జిల్లాకు, మున్సిపల్ రక్షణనిధి కమిటీలుగూడ యేర్పాటుచేయబడ్డాయి.

మెదకుజిల్లాకు నుండి 60 వేల సేకరణకు ప్రయత్నాలు జరుగుచున్నవి. దౌంతాబాద్ జిల్లాలోగూడ ప్రయత్నాలకే లోటూలేదు. దౌలతాబాద్ సమితి అధ్యక్షుడు శ్రీ నిరల్ రెడ్డి ఒక వెల గౌరవవేతనం రూ. 100, సమితి విశ్వాసి ఒకరోజు వేతనం రూ. 157, సమితిసిబ్బంది ఉపాధ్యాయులు రూ. 166 నిధికి విరాళముగా అందజేశారు.

శ్రీ యతిరాజారావు ఆదర్శవంతమైన చర్య

వరంగల్, డిసెం 12

ఒకేవ్యాయం రెండు బాధ్యతలను సమర్థవంతంగా నెరవేర్చుట అసంభవమని భావించి వరంగల్ జిల్లా కొడకండ్ల పంచాయతి సమితి అధ్యక్షుడు గాను, శాసన సభ్యుడుగను యున్న శ్రీ యస్. యతిరాజారావు సమితి అధ్యక్షతకు రాజీనామా యిచ్చారు. ఈ విధంగా రాజీనామా యిచ్చిన వారు యింతవరకెవరూ లేరు. శ్రీ యతిరాజారావు గత సోమవారము సమితిసమావేశంలో తన రాజీనామా వల్ల యేర్పడినఖాళీకి శ్రీ కె. మధుసూదనరెడ్డి పేరును ప్రతిపాదించగా యేకగ్రీవముగా యెన్నికయ్యారు.

ఇండియా-పాకిస్తాన్ మంత్రుల స్థాయి సమావేశం

న్యూఢిల్లీ, డిసెం 12

ఇండియా, పాకిస్తాన్ మధ్య మంత్రుల స్థాయి సమావేశం రావల్పిండిలో ఈనెల 26, 27, 28 తేదీలలో జరుగుతుంది. ఇట్టి సమావేశాలు ఇండియా లోను తిరిగి పాకిస్తాన్ లోను జరుగుతవి. ఇండియా ప్రతినిధి వర్గానికి మంత్రి స్వర్ణ సింగ్ పాక్ ప్రతినిధి వర్గానికి భుట్టో బాయకత్వం వహిస్తారు.

సెంట్రల్ రైల్వే నోటీసు

భారత రైల్వేల చట్టం 55, 56 సెక్షన్ 1962 డిసెంబర్ 30 వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు నిజాంబాద్ లోని గూడ్స్ ఆఫీసులో భారతదేశ్యతుని వజాన లైసెన్సు యివ్వబడినట్టి ఎవరికి చెందనట్టి పరుకుల బహిరంగ వేలం చేయబడుతవి. ఈ సరుకుల పట్టిక నిజాంబాద్ లోని అన్‌క్లెయిమ్డ్ గూడ్స్ ఆఫీసు నోటీసు బోర్డుపై కలదు. ఈ సరుకుల సరియైన వర్ణన వాటి సంఖ్యను గూర్చి రైల్వేవారు ఎట్టి బాధ్యతను వహించరు. వేలము నుండి ఏ సరుకునైనా ఉపసంహరించుకునే హక్కు వారికి కలదు. వేలము చేయబడు సరుకుల శనివారం 29 డిసెంబర్ 62 నాడు ఉదయం 11 నుండి పగలు ఒంటి గంటలకు మరియు 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష చేసుకోవచ్చును.

రేపు సా॥ 2-30 గం॥ గొప్ప విడుదల

వాహిని వారి: మల్లేశ్వరి (తెలుగు) (కొత్త వింటు)

కా: ఎన్. టి. రామారావు, భానుమతి.

దర్శకత్వం: బి. ఎన్. రెడ్డి
సంగీతం: యస్. రాజేశ్వరరావు

ప్రభాత్ - హైదరాబాద్
—విజయ రిలీజ్.

రేపే ఉ॥ 11-00 గం. ఆటతో ప్రారంభం

* బంధువుల బాంధవ్యం పెడితే విందు, పెట్టకపోతే బంద్.
* కన్నబిడ్డల సంబంధంకూడా కేవలం ఋణానుబంధమే.
* కాని ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి నోట్లో నాలికలా మెదిలి స్నేహితుడై, చుట్టమై, సేవకుడై సంచరించే ఆత్మబంధువు అరుదు:

సారథి స్టూడియోస్:

ఆత్మబంధువు

కా: ఎన్. టి. రామారావు, సావిత్రి, రంగారావు, రేలంగి, కన్నాంబ, వద్దనాథం, గిరిజ, శారద.

దర్శకత్వం: రామకృష్ణ.

దీపక్ హైదరాబాద్. & రాజేశ్వర్ నిజాంబాద్.
మరియు శ్రీనివాస్ పిక్చర్ ప్యాలెస్ - వరంగల్.
—నవయుగ.

రేపే 3-30 గం॥ గొప్ప విడుదల

టి. కె. ఫిలిమ్స్ వారి

శివపార్వతి

కా: త్రిలోకకపూర్, రాగిని, వందన, ఉల్‌హాస్, శివన్.

సంగీతం: దర్శకత్వం: } యస్. యన్. త్రిపాఠి

నారంగ్
(ఎయిర్ కండిషన్డ్) హైదరాబాద్
—ప్రభాత్ పిక్చర్స్ రిలీజ్.

Edited printed and published by N. NrothamReddy M A. for the golkonda puabli cation Ltd at golkonda printing press Hyderabad(A.P)

ఆపాత మధురగాన స్రవంతి విన్యసించును ముందర ప్రశాంతి

తుపాకుల కోసం స్వర్ణదానం ఆయుధాల కోసం ఆభరణాలు ఇవ్వండని

గానకోకిలల విజ్ఞప్తి

మాతృభూమి తన బిడ్డలమంది సర్వస్వము త్యాగముపై నిరీక్షించుచున్నది. శత్రువుల పాదధూళులుకు దేశమునకు విరివిగా విరాళములు కావలసియున్నవి.

నా నిస్వార్థసేవ ద్వారా యివ్వబడే యీ కార్యక్రమములో విరాళములిచ్చి ఇంటవగరములలోని సహృదయులు కార్యక్రమమును విజయవంతము చేయగలరు.

(సం) ఆశాభోస్లే.

నేడు మనంతో రేపటి మాతృదేశ రక్షణ స్వాతంత్ర్య రక్షణ కంటే మరొక త్యాగములేదు ప్రతివారు తమకు తోచిన విరాళ మివ్వగలరు.

యీ సదుద్దేశ్యముతో నేను యీ కార్యక్రమంలో పాల్గొని జాతిరక్షణకు ఇంటవగరము ప్రజలు విరివిగా విరాళము అందించగలరని ఆశిస్తున్నాను.

(సం) లతామంగేష్కర్.

లతా & ఆశా

మధురమైన సంగీతము విని ఆనందించండి:

జాతీయరక్షణనిధి సహాయార్థం

శనివారము 15 డిసెంబర్‌నాడు సా॥ 6-0 గం॥

నిజాం కాలేజి గ్రౌండ్స్‌లో

ఆర్థిక శాఖా మాత్యులు

శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డిచే ప్రారంభోత్సవం జరుపబడును.

జీవన్ కళ నృత్యములు, జానీవిస్కీ వినోద కార్యక్రమం
సౌండ్: ఫేమస్ ఫిలిమ్ సౌండ్ రికార్డిస్టు "మిశోక్రజల్"
నిజాంకాలేజి గ్రౌండ్ వద్ద మాత్రమే బుకింగ్.
రు. 5/-, 2/- తరగతులలో స్త్రీలకు ప్రత్యేక ఏర్పాట్లు.
గమనిక: హైదరాబాద్‌లో 15-12-62 న మంగేష్కర్ యొక్క కార్యక్రమం ఒకేఒక్కటి గలదు.
ఉచిత ప్రవేశములు లేవు.